DATE: 17-06-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3 పేజీలు - 08

సంచిక(Issue) : 66 వెల: రూ 5/-

prajamantalu.com

శుక్రవారం 17 జూన్, 2022



బీజేపీ రాష్ట్రపతి అభ్యర్థికి కేసీఆర్ మద్దతు ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బతీసాడు 5లో



మరోమారు కోరలు చాస్తోన్న కరోనా భారీగా పెరిగిన కేసుల సంఖ్య 5లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## అగ్నిపథ్‌పై హింసాత్మక నిరసనలు!

బీహార్ లో వరుసగా రెండో రోజు చేపట్టిన నిరసనలు

పోలీసులపై రాళ్లు రువ్విన విద్యార్థులు

పలు చోట్ల రైలు, రోడ్డు రవాణాకు అంతరాయం

రైలు అద్దాలను పగులగొట్టి, రైల్వే ఆస్తులను ధ్వంసం

కోచ్‌కు నిప్పంటించిన నిరసనకారులు



జెహానాబాద్,జూన్16:భారత రక్షణ విభాగానికి చెందిన త్రివిద దళాల్లో రాడికల్ రిక్రూట్‌మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం జూన్ 14న ప్రకటించిన 'అగ్నిపథ్' పథకానికి వ్యతిరేకంగా దేశంలో పలు చోట్ల హింసాత్మక నిరసనలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా బీహార్ లో వరుసగా రెండో రోజు చేపట్టిన నిరసనలు నేడు మిన్నంటాయి. పలు చోట్ల రైలు, రోడ్డు రవాణాకు నిరసనకారులు అంతరాయం కలిగించారు. భభువా రోడ్ రైల్వే స్టేషన్‌లో ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు అద్దాలను పగులగొట్టి, రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. ఒక కోచ్‌కు ఏకంగా నిప్పంటించారు. 'ఇండియన్ ఆర్మీ లవర్స్' అనే బ్యానర్ పట్టుకుని కొత్త రిక్రూట్‌మెంట్ స్కీమ్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. బీహార్‌లోని అర్రా, జెహానాబాద్, నవాడా.. ఇలా దాదాపు ఆర డజను ప్రాంతాల్లోని రైల్వే స్టేషన్ల వద్ద విద్యార్థులు భారీ స్థాయిలో పోగయ్యి పోలీసులపై రాళ్లు రువ్వారు. అంతేకాకుండా ఫర్నీచర్‌ను రైల్వే ట్రాక్‌పై విసిరి, తగులబెట్టారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఘటనలో పలువురు పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. - మిగతా 2లో

## బాసరలో కొనసాగుతున్న ఆందోళన

పలువురు ఆందోళనకు మద్దతు

మద్దతు తెలపడానికి వచ్చినవారి అరెస్ట్

మంచినీటి సరఫరా నిలిపివేసిన అధికారులు

సోషల్ మీడియా వేదికగా విద్యార్థుల సందేశాలు



నిర్మల్,జూన్15: బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థుల ఆందోళన మూడోరోజు గురువారం కూడా కొనసాగింది. మెయిన్ గేటు ఎదుట విద్యార్థులు నిరసన చేపట్టారు. దీంతో విద్యార్థులు గేటు వైపు దూసుకు రాకుండా పోలీసులు - మిగతా 2లో

## ట్రిపుల్ ఐటీ నూతన డైరెక్టర్‌గా ప్రొఫెసర్ సతీష్ కుమార్

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం

నిర్మల్,జూన్16: బాసర ట్రిపుల్ ఐటీ వద్ద విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. వీరి నిరసనల మధ్యే ట్రిపుల్ ఐటీ నూతన - మిగతా 2లో



## ఉద్రిక్తంగా మారిన కాంగ్రెస్ చలో రాజ్‌భవన్

ఖైరతాబాద్‌లో టూ వీలర్ దహనం.. బస్సు అద్దాలు ధ్వంసం

కాంగ్రెస్ కార్యకర్తలను ఎక్కడికక్కడే అడ్డుకున్న పోలీసులు

రాజ్‌భవన్ వెళుతుండగా రేవంత్ తదితరుల అరెస్ట్

తనను అడ్డుకున్న పోలీస్ కాలర్ పట్టుకున్న రేణుకా చౌదరి

పోలీస్ అధికారిపై ఫైర్‌బ్రాండ్ రేణుకాచౌదరి ఆగ్రహం

హైదరాబాద్,జూన్15: రాహుల్ గాంధీపై ఈడీ విచారణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ చేపట్టిన చలో రాజ్‌భవన్ ఉద్రిక్తంగా మారింది. టీపీసీసీ పిలుపునిచ్చిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. ఖైరతాబాద్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు స్కూటీకి నిప్పుపెట్టడంతో పాటు బస్సుల అద్దాలను ధ్వంసం చేశారు. అంతేగాకుండా బస్ ఎక్కి ఆందోళన చేశారు. రాజ్ భవన్ వైపు వెళ్లకుండా పోలీసులు భారీ కేడ్లు ఏర్పాటు చేశారు పోలీసులు. వాటిని తోసుకుని కాంగ్రెస్ నేతలు రేవంత్ రెడ్డితో - మిగతా 2లో

## కాశ్మీర్‌లో భారీ ఉగ్రకుట్ర భగ్నం

పుల్వామా జిల్లాలో పెద్ద ఎత్తున ఐఈడి స్వాధీనం

ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ముష్కరుల హతం

శ్రీనగర్,జూన్16: జమ్ముకశ్మీర్ పుల్వామా జిల్లాలో భారీ ఉగ్ర కుట్రను భగ్నం చేశారు. పుల్వామా జిల్లాలోని ఓ తోటలో ఉగ్రవాదులు పెట్టిన 15 కిలోల ఐఈడీని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. మరోవైపు.. కుల్గాం జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. పోలీసులు, భద్రతా సిబ్బంది. లాసిపోరా ప్రాంతం అర్ముల్లా గ్రామంలోని ఓ తోట?లో ఉగ్రవాదులు పెట్టిన 15 కిలోల ఐఈడీని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఉగ్ర కుట్రకు సంబంధం ఉన్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు కశ్మీర్ ఐజీపీ విజయ్ కుమార్ తెలిపారు. ఐఈడీని స్వాధీనం చేసుకోవటం ద్వారా భారీ కుట్రను పోలీసులు, భద్రతా బలగాలు భగ్నం చేశాయి. ఆ పేలుడు పదార్థాలు సుమారు 15 కిలోలు ఉంటాయి. అర్ముల్లా గ్రామంలో ఉగ్రవాదులు వాటిని ఓ తోటలో పెట్టారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని అన్నారు. గురువారం సాయంత్రం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టాయి బలగాలు. మిషిపోరా ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి - మిగతా 2లో

## టీఆర్ఎస్ పాలనలో కొడంగల్‌కు కొత్తరూపు

- పాలమూరు ఎత్తిపోతలతో ఇక్కడికి నీరందిస్తాం
- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి హరీష్
- రేవంత్ ఎమ్మెల్యేగా చేసిందేమీ లేదని విమర్శ
- కొడంగల్, కోస్గి ఆస్పత్రులు అభివృద్ధి
- ప్రశంసలు కురిపించిన మంత్రి కేటీఆర్

కొడంగల్,జూన్16: టీఆర్ఎస్ పాలనలో కొడంగల్‌కు కొత్తరూపు సంతరించుకున్నదని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గానికి రేపోమాపో పాలమూరు ఎత్తిపోతల నీళ్లు తెచ్చి మీ పాదాలు కడుగుతామన్నారు. పాలమూరు - మిగతా 2లో

## ఈ ఏడాదిలోనే అన్ని ఉద్యోగ ఖాళీలభర్తీ

- ఈ నెలలోనే గ్రూప్ 4 ఉద్యోగాల నోటిఫికేషన్
- స్థానికులకు 95శాతం ఉద్యోగాలు దక్కేలా నిర్ణయం
- పోలీస్ ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్
- పరిగిలో ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,జూన్15: ఈ ఏడాదిలోనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు.. 9200 గ్రూప్ 4 ఉద్యోగాల నోటిఫికేషన్ ఈ నెలలో ఉంటుందన్నారు. అందరూ అన్ని పోస్టులకు పరీక్ష రాసేందుకు వీలుగా ఒక దాని తర్వాత మరొక నోటిఫికేషన్ ఇస్తున్నామని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో మంత్రి గురువారం పర్యటించారు. ఇందులో భాగంగా పరిగిలో స్థానిక - మిగతా 2లో



## విద్యార్థుల సమస్యలు సిల్లీగా కనిపిస్తున్నాయా?

- చదువురాని వారిని విద్యామంత్రిని చేస్తే ఇలాగే ఉంటుంది
- మండిపడ్డ సిపిఐ నేత నారాయణ
- బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు మద్దతు
- ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీజేవైఎం
- ఆందోళన విరమించండి
- బాసర విద్యార్థులకు సబిత ట్వీట్



నిర్మల్,జూన్16: బాసర ఆర్జీయూకేటీ దగ్గర సీపీఐ నేత నారాయణను పోలీసులు అరెస్ట్ చేశారు. విద్యార్థులకు మద్దతుగా నిలిచేందుకు, వారితో మాట్లాడేందుకు వచ్చిన ఆయనను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై - మిగతా 2లో

## మన గురుకులాలు దేశానికే ఆదర్శం

సైనిక్ స్కూల్,మహిళా సైనిక్ డిగ్రీ కాలేజీ అద్భుతం

మంత్రి కొప్పుల ఈశ్వర్

రుక్మాపూర్ సైనిక్ స్కూల్, బీబీనగర్ సైనిక్ డిగ్రీ కాలేజీ ప్రవేశ పరీక్షల ఫలితాలను విడుదల చేసిన మంత్రి కొప్పుల



హైదరాబాద్ జూన్ 16 (ప్రజా మంటలు) : రుక్మాపూర్ పాఠశాలలో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశ పరీక్ష 3 వేల 550మంది రాయగా,ఫిజికల్, మెడికల్ టెస్టుల తర్వాత 78 మందికి ప్రవేశాలు లభించాయని నాయక్ తెలిపారు. సొసైటీలోని 30 మహిళా డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకై నిర్వహించిన ఎంట్రెన్స్ టెస్టుకు హాజరైన 25వేల మందిలో 965 మంది బీబీనగర్ కాలేజీని కోరుకున్నారని,వీరిలో 126 మందికి మాత్రమే ప్రవేశాలు లభించాయని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. మన తెలంగాణ గురుకులాలు మొత్తం విద్యారంగంలో దేశానికే ఆదర్శమని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అన్ని వర్గాల వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో - మిగతా 5లో

## ప్రజానాడి




## యూపీ బుల్‌డోజర్ కూల్చివేతలపై జోక్యం చేసుకోం

చట్టబద్ధంగా కూల్చివేతలు ఉండాలి

పిటిషన్‌పై విచరణలో సుప్రీం స్పష్టీకరణ

నివేదిక సమర్పించాలని యూపీ సర్కార్‌కు ఆదేశం



న్యూఢిల్లీ,జూన్16: బుల్డోజర్లతో యూపీ ప్రభుత్వం చేపట్టిన కూల్చివేతలపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధంగా కూల్చివేతల చర్యలు ఉండాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. బుల్డోజర్లతో ఆక్రమణల కూల్చివేతపై యూపీ - మిగతా 2లో

## తొలగించిన ఆసరా పెన్షన్లు ఇవ్వాల్సిందే

సీఎం కేసీఆర్‌కు బండి సంజయ్ బహిరంగలేఖ



హైదరాబాద్,జూన్16: ఆసరా ఫించన్ల జాబితా నుంచి తొలగించిన వారికి వెంటనే న్యాయం చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం 13లక్షల మందిని జాబితా తొలగించి వారికి అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి - మిగతా 2లో

# అగ్నిపథ్‌పై హింసాత్మక నిరసనలు!

**మొదటిపేజీ తరువాయి..**

పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు, నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు భాష్ప వాయువును ప్రయోగించారు. ఈ భారీ నిరసనలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని అనేక ప్రాంతాల నుండి కూడా నిరసనలు నివేదించబడ్డాయి. తాజాగా కేంద్రం ప్రకటించిన అగ్నిపథ్ పథకం ప్రకారం.. 17 నుంచి 21 ఏళ్ల మధ్య వయస్సున్న 45,000 మందిని నాలుగేళ్ల కాంట్రాక్టు ప్రాతిపదికన జవాన్లుగా రిక్రూట్ చేయనున్నారు. నాలుగేళ్ల సమయంలో వీరికి నెల జీతంగా రూ. 30 వేల నుంచి 40 వేలతోపాటు ఇతర అలవెన్సులు చెల్లిస్తారు.
ఆ తర్వాత వీరిలో 25 శాతం మందిని మాత్రమే శాశ్వత ఉద్యోగులుగా ఎంపిక చేస్తారు. రు15 ఏళ్లపాటు పాటు ఏడాదికి రూ.11 నుంచి 12 లక్షల ప్యాకేజీతో నాన్ ఆఫీసర్లుగా సర్వీసులో కొనసాగుతారు. మిగతా వారికి ఎటువంటి గ్రాట్యుటీ, పెన్షన్ సదుపాయం లేకుండా నిర్బంధ పదవీవిరమణ చేయిస్తారు. జవాన్లకు చెల్లించే భారీ జీతాలు, పెన్షన్లను తగ్గించుకుని ఆయుధాల సేకరన కోసం అధిక నిధులను వ్యచ్చించడమే లక్ష్యంగా కేంద్రం ఈ పథకాన్ని ప్రకటించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పాత విధానం ప్రకారం.. 16 ఏళ్ల నుంచి 21 ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులను 15 ఏళ్లపాటు దేశ సేవకు ఎంపిక చేస్తారు. అనంతరం పెన్షన్‌తో కూడిన రిటైర్‌మెంట్ ఉంటుంది. ఉద్యోగంలో చేరాక నాలుగేళ్లకే రిటైర్‌మెంటా? యుక్త వయసులోనే రిటైర్‌మెంట్ తీసుకుంటే మా భవిష్యత్తు ఏమికావాలి? అని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. పాత పద్ధతినే కొనసాగించాలంటూ డిమాండ్ చేశారు. నాలుగేళ్ల పదవీకాలం సర్వీసులకు ఎంపిక చేస్తే, వారిలో పోరాట స్ఫూర్తి దెబ్బతింటుందని, రిస్కు తీసుకోవడానికి వెనకాడుతారని విద్యావేత్తలు, సీనియర్ ఆర్మీ అధికారులు సైతం విమర్శిస్తున్నారు. 'అగ్నిపథ్' పథకంలో నాలుగేళ్ల సర్వీస్ అనేది చాలా తక్కువ సమయమని.. సర్వీస్ అయిపోయాక పరిస్థితి ఏంటనేది ఇటీవల తలెత్తిన ప్రధాన సమస్య. అయితే, అగ్నివీర్‌లుగా సేవలందించిన వారు తర్వాత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకుంటే వారికోసం ఆర్థిక ప్యాకేజీ, బ్యాంకు రుణ పథకాలు లభిస్తాయని ప్రభుత్వ అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇంకా పై చదువులు చదవాలనుకునే వారికి 12వ తరగతికి సమానమైన సర్టిఫికేట్ అందిస్తామని.. ఇది బ్రిడ్జ్ కోర్సు చేయాలనుకునే వారికి ఉపయోగపడుతుందని కేంద్రం చెబుతోంది. అంతేకాదు తర్వాత ఉద్యోగం చేయాలనుకునేవారికి సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్‌లో (సీఏపీఎఫ్), రాష్ట్ర పోలీసు శాఖలో ప్రాధాన్యత లభిస్తుందని తెలిపింది. అదేవిధంగా ఇతర రంగాలలో రాణించాలనుకునే వారికి అనేక అవకాశాలు లభిస్తాయని వివరించింది. అగ్నిపథ్'పై నెలకొన్న మరో సందేహమేంటంటే.. సైన్యంలో సేవలు అందించే అవకాశం యువతకు తగ్గుతుందా? దీన్ని అపోహగా కొట్టివేస్తూ.. సైన్యంలో అవకాశాలు మరింత పెరుగుతాయని ప్రభుత్వం పేర్కొంది. 'ప్రస్తుతం జరిగే ఆర్మ్‌డ్ ఫోర్స్ రిక్రూట్‌మెంట్ల కన్నా రాబోయే రోజుల్లో అగ్నివీర్‌ల రిక్రూట్‌మెంట్ మూడు రెట్లు పెరుగుతుంది' అని తెలిపింది. అగ్నిపథ్ వల్ల సాయుధ బలగాల సంఖ్య తగ్గుతుందనే అపోహ మాత్రమేనని ప్రభుత్వం పేర్కొంది. మొదటి సంవత్సరంలో రిక్రూట్ అయ్యే అగ్నివీరుల సంఖ్య సాయుధ దళాలలో3 శాతం మాత్రమే ఉంటుందని స్పష్టం చేసింది. నాలుగేళ్ల సర్వీస్ పూర్తయి తిరిగి సైన్యంలో చేరాలనుకునే వారిని పనితీరు ఆధారంగా ఎంపిక చేస్తారు. అలా ఎంపిక చేసిన వారిని శాశ్వత సైనిక ఉద్యోగాల్లోకి తీసుకుంటారు. వీరంతా 15 ఏళ్ల పాటు నాన్ ఆఫీసర్ ర్యాంకులో పనిచేయాల్సి ఉంటుంది. అగ్నిపథ్‌కు దరఖాస్తు చేసుకొనేందుకు కనీసం వయోపరిమితి పదిహేడు సంవత్సరాల నుంచి అత్యధికంగా 21 సంవత్సరాల వరకు అర్హత ఉంటుంది. అయితే, 21 ఏళ్ల వారికి దేశ సైన్యం మీద అంత అవగాహన ఉండదని విమర్శలు వస్తున్నాయి. దీనిపై స్పందిస్తూ.. ప్రపంచంలోని చాలా దేశాలు సైన్యంలో యువతపైనే ఆధారపడి ఉన్నాయని పేర్కొంది. ప్రస్తుత పథకం ద్వారా సైన్యంలో అనుభవం ఉన్నవారి కంటే యువత సంఖ్య ఎప్పటికీ ఎక్కువగా ఉండబోదని కూడా స్పష్టం చేసింది. అగ్నిపథ్ ద్వారా ఇరువురి సంఖ్య చెరి సమానంగా ఉంటుందని.. దీనికి ఇంకా చాలా సమయం పడుతుందని స్పష్టం చేసింది.

## కాశ్మీర్‌లో భారీ ఉగ్రకుట్ర భగ్నం

**మొదటిపేజీ తరువాయి..**

ఉన్నారన్న పక్కా సమాచారంతో మంగళవారం నుంచి నిర్బంధ తనిఖీలు చేపట్టాయి భద్రతా దళాలు. ఈ క్రమంలో గురువారం బలగాలపై ముష్కరులు కాల్పులకు పాల్పడగా.. ఎదురుకాల్పులకు దారి తీసింది. ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని సైనికాధికారులు తెలిపారు. ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలిపారు.

తొలగించిన ఆసరా పెన్షన్లు

## ఇవ్వాల్సిందే

**మొదటిపేజీ తరువాయి..**

కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. ఆసరా పథకం కింద కొత్త పింఛన్లు, తొలగించిన పింఛన్ లబ్దిదారుల పేర్లను మళ్లీ జాబితాలో వెంటనే చేర్చి.. వారికి నిధులు మంజూరు చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆసరా పింఛన్లపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన బహిరంగలేఖలో పేర్కొన్నారు. ఆసరా పింఛన్ల అంశంపై మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు సామాజిక సంస్థలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయితీ మున్సిపాలిటీలలో ఆసరా పింఛన్ లబ్దిదారులు పెండింగ్ దరఖాస్తుదారుల జాబితాను బహిరంగంగా నోటీస్ బోర్డుపై ఉంచాలని తెలిపారు. 2014 నుంచి 2022 వరకు ప్రభుత్వం 13లక్షల మంది ఆసరా పింఛన్ లబ్దిదారులను తొలగించిందని బండి ఆరోపించారు. అర్హులైన 13లక్షల మంది పింఛన్‌దారులను తొలగించడం వల్ల ప్రభుత్వం ప్రతీ ఏడాది 3వేల కోట్లను ఆదా చేసుకుంటోందని విమర్శించారు. వీరిని వెంటనే జాబితాలో చేర్చి న్యాయం చేయాలని భాజపా అధ్యక్షుడు డిమాండ్ చేశారు.

### టీఆర్‌ఎస్ పాలనలో కొడంగల్‌కు కొత్తరూపు

**మొదటిపేజీ తరువాయి..**

ప్రాజెక్టును అడ్డుకునేందుకు కేసులు వేస్తున్నారు. అయినా పనులు ఆగవని తేల్చిచెప్పారు. త్వరలోనే కొడంగల్‌కు సాగునీరు తీసుకొస్తామని స్పష్టం చేశారు.గతంలో ఈ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పని చేసిన రేవంత్ బస్ డిపో ఎందుకు తేలేకపోయారని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ఖతం అయిపోయిందన్నారు. ఆ పార్టీది ముగిసిన చరిత్ర అని నిప్పులు చెరిగారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్, కోస్గి ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపై మంత్రి కేటీఆర్



రెడ్డి మాటలు కోటలు దాటాయి తప్ప.. అభివృద్ధి మాత్రం గడప దాటలేదని ధ్వజమెత్తారు.
కొడంగల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ప్రసంగించారు. వికారాబాద్, నారాయణ్‌పేట్ జిల్లాల్లో మొత్తం రూ. 42.34 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసుకోవడం సంతోషంగా ఉందని హరీశ్‌రావు తెలిపారు. కోస్గి ఆస్పత్రిని రెండు నెలల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి కోరిక మేరకు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సదుపాయాలు పెంచి, నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామన్నారు. కొడంగల్‌లోనూ డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గతంలో ఇక్కడ తాగునీటి సమస్య ఉండే.. మిషన్ భగీరథతో ఆ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఎనిమిదేండ్లు ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి.. ఈ నియోజకవర్గానికి ఒక హాస్పిటల్, డిగ్రీ కాలేజీ, ప్రశంసల వర్షం కురిపించారు. ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ఆస్పత్రులు అభివృద్ధి చెందలేదంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. కానీ టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు అభివృద్ధి చేస్తున్నామని, కొడంగల్, కోస్గి ఆస్పత్రుల్లో మెడికల్ సదుపాయాలు అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కేటీఆర్. ఈ సందర్భంగా హరీశ్‌రావు చేసిన ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు. కొడంగల్ సివిల్ హాస్పిటల్ 50 బెడ్లకు అప్‌గ్రేడ్ చేశామని హరీశ్‌రావు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, ఎక్స్ రే, అల్ట్రా సౌండ్‌తో పాటు ఇతర సదుపాయాలు కల్పించామన్నారు. రూ. 5 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన సీహెచ్‌సీని రేపు ప్రారంభించబోతున్నట్లు హరీశ్‌రావు ప్రకటించారు.

బాసరలో కొనసాగుతున్న

## ఆందోళన

**మొదటిపేజీ తరువాయి..**

బారికేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో ఆర్‌జీయూకేటీ రెండో గేటు ఎదుట విద్యార్థులు బైఠాయించారు. మద్దతుగా వచ్చిన విద్యార్థుల కుటుంబసభ్యులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 12 డిమాండ్లతో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఎనిమిది వేల మంది విద్యార్థులంతా తరగతులను బహిష్కరించి వర్సిటీలో నెలకొన్న సమస్యలపై గొంతెత్తారు. వర్సిటీ ప్రధాన గేటు వద్ద రోజంతా బైఠాయించి ఆందోళన నిర్వహించారు. వర్షంలో తడుస్తూనే కదలకుండా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తంచేశారు. సీఎం కేసీఆర్ వర్సిటీకి వచ్చి.. సమస్యలు పరిష్కరించేదాక ఆందోళన ఆపబోమని స్పష్టంచేశారు. సోషల్ మీడియా వేదికగానూ వేల మంది విద్యార్థులు తమ నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చినా.. వైస్ చాన్సలర్‌తో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోనున్నట్లు విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించినా విద్యార్థులు మాత్రం పట్టు వీడటం లేదు. మాటలు చెప్పొద్దని.. తమ సమస్యలకు పరిష్కారం చూపాలని సోషల్ మీడియా వేదికగా మంత్రులకు విద్యార్థులు ఘాటైన సమాధానాలిచ్చారు. మూడోరోజూ ఆందోళనతో బాసర ట్రిపుల్ ఐటీ దగ్గర ఉద్రిక్తత కొనసాగుతోంది. ఖాళీ వాటర్ బాటిల్స్ తో విద్యార్థులు నిరసనకు దిగారు. అయితే మెయిన్ గైట్ వైపు విద్యార్థులు రాకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు విద్యార్థులకు మద్దతుగా వస్తున్న తల్లిదండ్రులు సహా నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంకోవైపు విద్యార్థుల ధర్నాకు మద్దతు తెలిపేందుకు వచ్చిన తెలంగాణ జనసమితి నేత చీఫ్ కోదండరాంను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమ డిమాండ్లు నెరవేరుస్తామని ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చేవరకు నిరసనలు కొనసాగిస్తామని విద్యార్థులు తేల్చిచెప్పారు. విద్యార్థులకు మద్దతు తెలిపేందుకు వస్తున్న నేతల్ని ఎక్కడిక్కడ అడ్డుకుంటున్నారు. దీంతో ట్రిపుల్ ఐటీ దగ్గర గందరగోళ పరిస్థితి నెలకొంది. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆందోళనకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని ఎంపీ సోయం బాపురావు అన్నారు. బాసరలో అరకొర వసతులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యార్థుల సమస్యలు ఎదుర్కొం టున్నాని..సర్కార్ వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే బాసరలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు అధికారులు తాగునీటి సరఫరాను నిలిపివేశారు. దీంతో నీరు లేక విద్యార్థులు ఇబ్బందులకు లోనవుతున్నారు. ఈ విధంగా తమపై ఒత్తిడి తెస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మా క్యాంపస్ ఎస్పీ కంట్రోల్‌లో ఉంది...తాగునీరు, విద్యుత్ సౌకర్యం పునరుద్ధరించాలని విద్యార్థులు ట్వీట్ చేశారు. మరోవైపు బాసర ఆర్జీయూకేటి( ట్రిపుల్ ఐటి) మెయిన్ గేటు వద్ద విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. విద్యార్థులు గేటు వైపు దూసుకురాకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. బారికేడ్లను ఏర్పాటు చేశారు. 12 డిమాండ్లతో గత మూడు రోజులుగా విద్యార్థులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే.

### ట్రిపుల్ ఐటీ నూతన డైరెక్టర్‌గా ప్రొఫెసర్ సతీష్ కుమార్

**మొదటిపేజీ తరువాయి..**

డైరెక్టర్‌గా ప్రొఫెసర్ సతీష్ కుమార్ నియామకం జరిగింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టర్ నియామకంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కాగా తమ డిమాండ్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదని వెల్లడించారు. ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని విద్యార్థులు స్పష్టం చేశారు. గత మూడ్రోజులుగా వివిధ సమస్యలపై విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ విద్యార్థులు నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందే. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు శాంతించలేదు. 12 డిమాండ్లతో విద్యార్థులు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు. విద్యార్థులు గేటు వైపు దూసుకురాకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. బారికేడ్లను ఏర్పాటు చేశారు. మరోవైపు ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. వారికి తాగునీటి సరఫరాను నిలిపివేశారు. దీంతో నీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

ఉద్రిక్తంగా మారిన కాంగ్రెస్

# చలో రాజ్‌భవన్

**మొదటిపేజీ తరువాయి..**

పాటు పలువురు నేతలు పరుగెత్తారు. వారిని అడ్డుకునే క్రమంలో పోలీసులకు కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి, గీతారెడ్డి, శ్రీధర్ బాబు, అంజన్ కుమార్ లను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. రేవంత్ రెడ్డి అరెస్ట్‌తో పాటు వందలాదిగా తరలి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. వారిపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడంతో పలువురికి గాయల య్యాయి. పోలీసుల తీరుపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రాహుల్ గాంధీని ఈడీ విచారణ పేరుతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు గురి చేస్తున్నారంటూ రాజ్ భవన్ ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజ్ భవన్ ముందు బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు.. ఐడీ కార్డు ఉంటేనే రాజ్ భవన్ సిబ్బందిను కూడా లోపలకి అనుమతించారు. మరో వైపు రాజ్ భవన్ ముట్టడికి పిలునివ్వడంతో కాంగ్రెస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తోందని ఫైర్ అయ్యారు. పోలీసులు తమని రెచ్చగొట్టం వల్లే వాహనాలను ధ్వంసం చేశారమన్నారు . ఘర్షణలో కొందరు సంఘవిద్రోహ శక్తులు చేరి తమ పార్టీని దెబ్బతీసే కుట్ర చేశారన్నారు. కాంగ్రెస్ నేతల ధర్నాతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనాలు కిలోమీటర్ కొద్ది నిలిచిపోయాయి. నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ మహిళా కార్యకర్తలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనను అడ్డుకున్న పోలీసులతో రేణుకా చౌదరి వాగ్వాదానికి దిగింది. ఓ పోలీసు కాలర్ ను పట్టుకుంది. దీంతో ఆమెను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో నగరంలోని ఖైరతాబాద్‌లో కాంగ్రెస్నేతల ఆందోళనలు ఉద్రిక్తతకు దారి తీసింది. రోడ్డుపై యువజన కాంగ్రెస్ నేతలు బైక్‌కు నిప్పు పెట్టారు. బస్సులను అడ్డుకుని నిరసనకు దిగారు. ఆర్టీసీ బస్సు అద్దాలను ధ్వంసం చేశారు. యూత్ కాంగ్రెస్ నేత అనిల్ కుమార్ యాదవ్ ఆర్టీసీ బస్ ఎక్కి నిరసన తెలిపారు. కాంగ్రెస్ నేతల ఆందోళనలతో ఖైరతాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఈ క్రమంలో ఖైరతాబాద్ సర్కిల్ వద్దకు కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా చేరుకుంటున్నారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలు రాజ్‌భవన్‌కు వెళ్ళకుండా బారికేడ్లను అడ్డుపెట్టారు. అయితే ఎట్టి పరిస్థితుల్లో రాజ్‌భవన్ వద్ద నిరసన తెలుపుతామని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు స్పష్టం చేశారు. 'నన్నే పట్టుకుంటావా.. స్టేషన్‌కు వచ్చి మరీ కొడతా' అంటూ పోలీసు అధికారిపై మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి తీవ్రంగా ఫైర్ అయ్యారు. 'నాపై చేయి వేస్తే పార్లమెంట్ వరకు ఈడ్చుకెళ్తా' అని హెచ్చరించారు. అనంతరం రేణుకా చౌదరిని పోలీసులు వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ దృశ్యాలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. మాజీ కేంద్రమంత్రి, ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి కన్నెర్ర చేశారు. ఒక్కసారిగా శివంగిలా మారిపోయారు. ఛలో రాజ్‌భవన్‌లో పోలీసులకు చుక్కలు చూపించారు. అరెస్టు చేసేందుకు యత్నించిన ఖాకీలను ఖబడ్దార్ అంటూ హడలెత్తించారు. మహిళా నేతలతో వచ్చిన రేణుకను పోలీసులు అడ్డగించారు. అరెస్టు చేసే క్రమంలో ఓ మహిళా పోలీస్ రేణుకను పట్టుకునేందుకు యత్నించారు. అంతే ఆమెపై కన్నెర్ర చేశారు. 'తనను టచ్ చేస్తే ఖబడ్దార్' అంటూ వార్నింగ్ ఇచ్చారు. అంతటితో ఆగని రేణుకా చౌదరి ఎస్ఐ కాలర్ పట్టుకున్నారు. నన్నే అరెస్టు చేస్తారా? అంటూ రచ్చ రచ్చ చేశారు. రేణుకా తీరుతో పోలీసులు ఒకింత భయపడ్డారు. భట్టి విక్రమార్క, రేణుకా చౌదరిపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. నేతల అరెస్టులను నిరసిస్తూ పంజాగుట్టలో టీ కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. గోషామహల్ స్టేడియానికి భట్టి, రేణుకా, జగ్గారెడ్డిలను తరలించిన పోలీసులు స్టేడియంవద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్టేడియంలోకి ఎవరూ వెళ్లకుండా గేట్లు మూసేశారు. మరోవైపు టీపీసీసీ రేవంత్ రెడ్డిని బొల్లారం పీఎస్‌కు తరలించారు. రాజ్‌భవన్ ముట్టడి ఉధృతంగా మారింది. పోలీసులు, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అరెస్టు చేసి స్థానికంగా ఉండే పోలీస్ స్టేషన్లకు తరలించారు. పోలీసులు తనను రెచ్చగొట్టి, దుర్భాషలాడారని రేణుకా చౌదరి అన్నారు. అందుకే ఎస్ఐ చొక్కా పట్టుకున్నట్లు ఆమె తెలిపారు. పోలీసులు సజావుగా వ్యవహరించి ఉంటే ఇలాంటి చర్యలు జరిగేవికావని ఆమె అన్నారు. మొత్తంమీద కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు.

## ఈ ఏడాదిలోనే అన్ని ఉద్యోగ ఖాళీలభర్తీ

**మొదటిపేజీ తరువాయి..**

ఎమ్మెల్యే అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ..రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను ఈ సంవత్సరంలో భర్తీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా చేశారు. పట్టు బట్టి, ఢిల్లీ పోయి కేంద్రాన్ని ఒప్పించారని హరీష్ వ్యాఖ్యనించారు.
33 శాతం పోలీసు ఉద్యోగాలు మహిళలకు సీఎం కేసీఆర్ కల్పించారని మంత్రి వెల్లడించారు. మొన్న సివిల్స్‌లో ర్యాంకులు సాధించిన వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. లక్ష్యం సిద్ధించాలంటే, చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. బాగా చదివి తల్లిదండ్రుల పేరు తేవాలని..వారి ఆశలు నిలబెట్టాలని మంత్రి హరీష్ రావు విద్యార్థులకు వివరించారు. తెలంగాణ వచ్చిన తర్వాత 1.35 లక్షల ఉద్యోగాల నియామకం పూర్తిచేశామని హరీశ్‌రావు తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు మరో 91 వేల ఉద్యోగాలను ప్రకటించారని, అందులో ఇప్పటికే 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చాయని చెప్పారు. త్వరలోనే మరో 9,200 గ్రూప్-4 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రాబోతున్నాయని పేర్కొన్నారు. ఏడాదిలోపే ఈ ఉద్యోగాలన్నీ భర్తీచేస్తామని స్పష్టంచేశారు. ఇక నుంచి ఏటా ఉద్యోగ క్యాలెండర్‌ను రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం కేసీఆర్ ఆదేశించినట్టు వెల్లడించారు. పోలీస్ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు.
అన్ని ఉద్యోగాల్లో స్థానికులకు 95 శాతం రిజర్వేషన్ ఇస్తున్నామని తెలిపారు. ఉద్యోగార్థులు చిత్తశుద్ధితో చదివి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కొన్నిరోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి, తాత్కాలిక ఆనందాలు పక్కకుబెట్టి దీర్ఘకాలిక లక్ష్యం కోసం ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపి రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆనంద్ తదితరులు పాల్గగొన్నారు.

## విద్యార్థుల సమస్యలు సిల్లీగా కనిపిస్తున్నాయా?

**మొదటిపేజీ తరువాయి..**

నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువురాని వ్యక్తిని విద్యాశాఖ మంత్రిని చేశారని దుయ్యబట్టారు. విద్యార్థుల సమస్యలు విద్యామంత్రికి సిల్లీగా కనిపిస్తున్నాయని మండిపడ్డారు. విద్యార్థులను నక్సల్స్‌తో పోల్చడం దుర్మార్గమన్నారు. సమస్యను పరిష్కరించడం చేతగాకే వక్రభాష్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇంతటి దుర్మార్గమైన ప్రభుత్వం ఎక్కడా లేదని నారాయణ మండిపడ్డారు.బాసరలో ఏర్పాటైన రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం లో అదే ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన చేస్తున్నారు. విద్యార్థులు 12 రకాల డిమాండ్లను అధికారుల ముందుంచారు. అందులో చాలా వరకు వారికి అన్ని అత్యవసరమని చెప్పవచ్చు. రెగ్యులర్ వీసీని నియమించాలని, క్యాంపస్‌లోనే ఉండాలని, అధ్యాపకుల సంఖ్యను పెంచాలని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధారిత విద్యను అందించాలని, హాస్టల్ తరగతి గదులకు మరమ్మతులు చేయాలని, ల్యాప్‌టాప్‌లు, యూనిఫామ్‌లు, మం చాలు, బెడ్‌లు అందించాలని, నాణ్యమైన భోజనం అందేలా చూడాలని, పీటీలను నియమించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర కార్యాలయం ప్రధాన రహదారిపైయువ మోర్చా నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్ మాట్లాడుతూ... బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు తమ సమస్యలను పరిష్కరించాలని పోరాటం చేస్తున్నారన్నారు. 6 వందల మంది విద్యార్థులు 12 డిమాండ్లతో పోరాటం చేస్తుంటే.. విద్యాశాఖ మంత్రి సిల్లీ సమస్యలంటూ ఎగతాళి చేశారని మండిపడ్డారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను చర్చల పేరుతో బెదిరింపులకు గురి చేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్‌ను తొలగించాలన్నారు. ప్రభుత్వం తక్షణమే సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో రేపటి నుంచి బాసరకు వెళ్లి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని భానుప్రకాష్ స్పష్టం చేశారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆందోళనపై రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక ఏర్పడింది. జోరుగా వర్షం పడుతున్నా లెక్క చేయకుండా విద్యార్థులు నిరసన కొనసాగించడం.. గవర్నర్ సహా ప్రతిపక్షాలు విమర్శించడం.. విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తుండడం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచింది. ఈ నేపధ్యంలో ఇంచార్జ్ వీసీతో పాటు.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, హోం మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తదితరులతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి పరిస్థితి సమీక్షించారు. అనంతరం విద్యార్థులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై సమావేశంలో చర్చించామని.. వాటి పరిష్కారం పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆమె ట్వీట్ చేశారు. విద్యార్థులు వెంటనే ఆందోళన విరమించాలని మంత్రి సబితా ట్విట్టర్ ద్వారా విజ్ఞప్తి చేశారు.

యూపీ బుల్‌డోజర్ కూల్చివేతలపై

## జోక్యం చేసుకోం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రభుత్వం మూడు రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. యూపీ ప్రభుత్వం ఓ వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని వారి ఆస్తులను నేలమట్టం చేస్తోందని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని పిటిషనర్లు ఆరోపించారు. చట్టబద్ధ ప్రక్రియను అనుసరించకుండా ఇక ముందు కూల్చివేతలు చేపట్టరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని జమైతే ఉలేమా హింద్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. చట్ట నిబంధనలకు లోబడే కూల్చివేత డ్రైవ్‌ను చేపట్టామని, బుల్డోజర్లతో ఆక్రమణలను కూల్చివేసే ముందు నోటీసులు జారీ చేయలేదని పిటిషనర్ ఆరోపణలను రాష్ట్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. అయితే తాము యూపీ ప్రభుత్వ చర్యలను నిలిపి వేయాలని కోరడం లేదని, ఎలాంటి చర్యలైనా చట్ట పరిధిలో ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంది. తమ అభ్యంతరాలను తెలిపేందుకు ప్రభుత్వానికి సమయం



ఇస్తామని, ఆలోగా పిటిషనర్ల భద్రతనూ తాము కాపాడాలని తెలిపింది. వారు (పిటిషనర్లు) కూడా సమాజంలో అంతర్భాగమని స్పష్టం చేసింది. కూల్చివేతలు చట్ట పరిధిలో సాగాలని నొక్కిచెప్పిన కోర్టు విచారణను మరుసటి వారానికి వాయిదా వేసింది. ఇక సొలిసిటర్ జనరల్ వాదనలు వినిపిస్తూ జహంగిర్‌పురిలో ఆస్తుల యజమానులు ఏ వర్గం వారు అని చూడకుండా అలాంటి కట్టడాలను ప్రభుత్వం కూల్చివేసిందని గుర్తుచేశారు.




## పట్టణ ప్రగతి అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**జగిత్యాల జూన్ 16 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా లో నూతనంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. త్వరలో జగిత్యాల పట్టణంలో అన్ని ప్రధాన కూడళ్ల అభివృద్ధి చేస్తామని మొదటగా కొత్త బస్టాండ్ మరియు పాత బస్టాండ్ కూడళ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలియచేసారు. కొన్ని మార్పులు సరిచేయమని అధికారులను, గుత్తేదారుని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేవిధంగా కూడళ్ళ అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పలేపు రాజు, డి.ఈ. రాజేశ్వర్, కౌన్సిలర్లు బొడ్ల జగదీష్, పంబాల రామ్, క్యాదాసు నవీన్, నాయకులు దాసరి ప్రవీణ్, వొద్ది రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలలో ఆటపాటలతో విద్య

**జగిత్యాల రూరల్ జూన్ 16 (ప్రజామంటలు):** అంగన్వాడీ కేంద్రాలలోనే చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్య అందుతుందని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. గురువారం జగిత్యాల మండలం మోరపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ లలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొని చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో



చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ ప్లే స్కూల్ లకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలలో సృజనాత్మకతతో కూడిన విద్య ను అందించడం జరుగుతుందని,అదే విధంగా పౌష్టికాహారం కూడా అందిస్తారని తెలిపారు.ప్రతి ఒక్కరు 3నుండి 6సంవత్సరాల చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లే సత్యమ్మ, ఎంపీటీసీ భూమారెడ్డి, ఉపసర్పంచ్ లింగారెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మురళి మనోహర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస మూర్తి, గ్రామ కార్యదర్శి రాజారెడ్డి, అంగన్వాడీ టీచర్లు సంకోజీ పద్మా రాణి, జమున, శైలజ మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దళితుల జీవితాల్లో వెలుగులు నింపడానికి దళిత బందు పథకం

### - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**బీర్పూర్ జూన్ 16 (ప్రజామంటలు):** బీర్పూర్ మండల మంగెల గ్రామం కి చెందిన రాస శంకర్, తాళ్ళ ధర్మారం గ్రామానికి చెందిన సదాల అశోక్ కి దళిత బంధు పథకం ద్వారా మంజూరైన మహీంద్రా కంపనీ గూడ్స్ వాహనాలను లబ్ధిదారులకు



అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దళితుల జీవితాల్లో వెలుగులు నింపి భావితరాలకు బంగారు బాట వేయాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకం అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్, జిల్లా కెడీసీసీ మెంబర్ ముప్పాల రామ్ చందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నేరాలను అరికట్టేందుకు పోలీసులకు సహకరించాలి

**రఘునాథపల్లి జూన్ 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని ప్రజలు



సిసి కెమెరాల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని స్టేషన్ ఘన్పూర్ ఏసిపి రఘు చందర్, ఐపీఎస్ అధికారి పంకజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ కోరారు. గురువారం రఘునాథపల్లి మండలం వెల్లి గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయగా వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సీసీ కెమెరాలు ఆదర్శంగా నేరాలను తగ్గించేందుకు ఉపయోగపడుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు పోలీసులు ప్రత్యేకంగా చేస్తున్నారని వారు తెలిపారు.

## వరి కొయ్యలు కాల్చకుండా రైతులకు అవగాహన కలిగించాలి

**చిల్పూర్ జూన్ 16 (ప్రజామంటలు):** గ్రామాలలో అగ్రికల్చర్ ఆఫీసర్లు ఉన్నారు, కాని వారితో రైతులకు ఎలాంటి మేలు లేదు మే నెలలోనే వ్యవసాయ అధికారులు రైతు అవగాహన సదస్సు



లు నిర్వహించి పంటలకు ఏ సీజన్ లో ఏమీ మందులు కొట్టాలి, ఏలాంటి ఎరువులు వాడాలి అని ప్రతి గ్రామానికి కొందరిని రైతులను ఎంపిక చేసి వారికి చెప్పుతూ మిగతా రైతులను భాగస్వామ్యం చేసినట్లుఐతే కొంతమంది రైతులకు అవగాహన కల్గుతుంది. వ్యవసాయ అధికారులు రైతుల వెళ్లి అట్టి పంటలను పరిశీలించి వారు వాడే రసాయనిక మందులు ఎరువులు ఎలాంటివి అని పరిశీలన చేసినట్లుఐతే అందులో నాసిరకం ఎరువులు మందులు బయటకు వస్తుంటాయి. కావున వ్యవసాయ అధికారులు రైతు సదస్సు లు నిర్వహించకుండా ఉండడం వలన రైతులు అనేక రకాలుగా నష్టపోతున్నారు. మండలంలోని పాలు గ్రామాలలో వ్యవసాయ భూములలో రైతులు వేసిన పంటలు వరి, మొక్కజొన్న, పత్తి, తదితర పంటల యొక్క మిగులు పత్తి కట్టెలు, మొక్కజొన్న చొప్పను, కాల్చ కుండ అట్టి చేలులలోనే కొద్దిగా వచ్చిగా ఉన్నప్పుడు రోటవేటర్ తో కలియ దున్నితే అట్టి కట్టెలు ఎరువులు గా మరడమే కాకుండ భూమి సారవంతం పెరుగుతుంది. వరి గడ్డిని కూడ పొలం దున్నేముందు రెండు రోజులు పొలానికి నీళ్లు వదిలి కలియ దున్నితే మంచి ఎరువు గా మారుతుంది, దీనివల్ల అధిక దిగుబడి సాధిస్తారు. ఇలాంటివి రైతులకు తెలియజేసే అని రైతులను నష్టపోకుండా అభివృద్ధి చెందడానికి సహకరించాలని సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్ అన్నారు.

## ఘనంగా మర్రి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### హాజరైన కిషన్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, గీతారెడ్డి

**సికింద్రాబాద్ జూన్ 16 (ప్రజామంటలు):** దివంగత మాజీ ముఖ్యమంత్రి, ఐదు రాష్ట్రాలకు గవర్నర్గా పని చేసిన మర్రి



చెన్నారెడ్డి పెద్ద కుమారుడు మర్రి రవీందర్ రెడ్డి 80 వ జన్మదిన వేడుకలు బేగంపేట ఫైగా ప్యాలెస్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బర్త్ డే వేడుకల్లో పలువురు ప్రముఖులు హాజరై రవీందర్ రెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం టీపీసీసీ మెంబర్గా వ్యవహరిస్తున్న రవీందర్ రెడ్డి గతంలో ఏపీసీసీ జనరల్ సెక్రటరీగా పనిచేశారని, సౌమ్యుడు, కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా, కార్యకర్తలకు అండగా, భావితరాల నాయకులకు మార్గదర్శిగా ఉన్న మర్రి రవీందర్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని అతిథులు, అభిమానులు ఆకాంక్షించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, రవీందర్ రెడ్డి సోదరుడు మర్రి శశిధర్ రెడ్డి అతిథులను సాదారంగా ఆహ్వానించారు. ముందుగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ వేద పండితుల మంత్రోశ్చరణాల మధ్య రవీందర్ రెడ్డికి అమ్మవారి ఆశీస్సులతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందచేశారు. ఈ సందర్భంగా అన్ని పార్టీలకు చెందిన రాష్ట్ర నాయకులు ముఖ్యంగా సనత్ నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేలాది మంది తరలివచ్చి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. మర్రి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమానికి వచ్చిన వారిలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు డి. శ్రీధర్ బాబు, మాజీ మంత్రులు మైసూరరెడ్డి, జి. గీతారెడ్డి, సమరసింహారెడ్డి, టి. సుబ్బరామిరెడ్డి, ఎంపీ ఆర్. సురేశ్ రెడ్డి, ప్రొ. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే, మాజీ హుడా ఛైర్మన్ కోదండ రెడ్డి, ఎమ్ ఎస్ ప్రభాకర్, మాజీ మంత్రి డి. కే. ఆరుణ, అంజన్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ సుచిత్ర శ్రీకాంత్, నాయకులు ఆదం సంతోష్ కుమార్, శీలం ప్రభాకర్, బాల్ రెడ్డి, దయానంద్, గుంటి సత్యనారాయణ, షేక్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి భూనిర్వాసితులపై దాడులు సిగ్గుచేటు

### సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం.

### సిఎం కెసిఆర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలి

**హుస్నాబాద్ జూన్ 16 (ప్రజామంటలు):** అక్కన్నపెట మండలం గౌరవెల్లి రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని అడిగిన భూనిర్వాసితులైన రైతులపై పోలీసులు లాఠీఛార్జి, టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,



నాయకులు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నిరసిస్తూ గురువారం హుస్నాబాద్ పట్టణంలోని మల్లేచెట్టు చౌరస్తా వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.... గౌరవెల్లి రిజర్వాయర్ లో సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని గత రెండు పర్యాయాలుగా అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం భూ నిర్వాసితుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తూ నష్ట పరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై గడిపె మల్లేశ్ ధ్వజమెత్తారు.గత 5 రోజులుగా నిర్వసిత రైతుల సమస్యలు పరిష్కారం చూపకుండానే స్థానిక ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ టి.ఆర్.ఎస్ గుండాలతో రైతులపైకి ఉసిగొలిపి పెద్ద గొడవలు సృష్టించి పోలీసులతో లాఠీచార్జి చేయించడం దుర్మార్గమైన చర్య అని నిర్వాసితుల పై జరిగిన దాడిని గడిపె మల్లేశ్ ఖండిస్తూ దాడులకు ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం రైతు, కూలీ కుటుంబాలు తమ తాత, తండ్రుల కాలం నుండి సంపాదించుకున్న భూములను, కోటి ఆశలతో నిర్మించుకున్న ఇండ్లను సర్వం కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న వారిపై అర్ధరాత్రి పోలీసులను, ప్రత్యేక పోలీసు బలగాలను గ్రామాల్లోకి పంపించి బలవంతంగా ఇండ్లల్లో చొరబడి నిర్వాసితులను భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదని హుస్నాబాద్ ఎమ్మెల్యే, పోలీసుల తీరుపై గడిపె మల్లేశ్ మండిపడ్డారు. గౌరవెల్లి రైతులు మద్దతు తెలుపుతున్న ప్రతిపక్ష పార్టీలు ప్రాజెక్టు నిర్మాణంకు వ్యతిరేకం కాదని ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన 2013 చట్టం ప్రకారం ప్యాకేజీ పూర్తిస్థాయిలో ఇవ్వకుండా మహిళా రైతు, కూలీలపై దౌర్జన్యంగా దాడులు చేయడం, తీవ్ర గాయాలు అయ్యే విధంగా లాఠీ చార్జి నిర్వహించడం దుర్మార్గమైన చర్య అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని వెంటనే భూనిర్వాసిత రైతు,కూలి కుటుంబాలకు చట్టం ప్రకారం పూర్తి స్థాయిలో నష్ట పరిహారం చెల్లించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యేక చొరవ తీసుకొవలని లేనిపక్షంలో ప్రజా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని గడిపె మల్లేశ్, టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జెరిపోతుల జనార్ధన్, సిపిఐ మండల నాయకులు, పూదరి రఘుపతి, మాడిశెట్టి శ్రీధర్, తోట అయిలయ్య, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజు కుమార్, చింతకింది కుమార్, భారత జాతీయ మహిళా సమాఖ్య మండల నాయకురాల్లు లింగాల మమత, రాయికుంట మంజుల, ఎఐవైఎఫ్ నాయకులు పెట్టుగడి గణేష్, మౌటం లింగయ్య, గడిపె దిలిఫ్, కొమ్ముల రజిని కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీలో బయటపడ్డ వర్గ పోరు

### రాత్రికి రాత్రే ఫ్లెక్సీ ధ్వంసం

**జనగామ జూన్ 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో ఒక టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను అదే టీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ధ్వంసం చేయడం పట్ల మండలంలో చర్చనీయంగా మారింది. ఫ్లెక్సీల గొడవతో టీఆర్ఎస్ పార్టీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. ధ్వంసం చేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో తమ నాయకుని ఫ్లెక్సీ ఫోటోలు లేదనే కారణంతో ఒక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా రాత్రికి రాత్రే ఫ్లెక్సీని ధ్వంసం చేశారు. దీంతో సదరు జన్మదిన వేడుకలు జరుపుకునే వ్యక్తి టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్దకు చేరుకొని చూడగా అప్పటికే ఆ ఫ్లెక్సీలు ధ్వంసమై ఉండడంతో ఎవరు చేశారు? అనే కోణంలో ఆయన ఆరా తీయగా సొంతగూటికి చెందినవారే ధ్వంసం చేయడం పట్ల ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు తలెత్తడంతో ఇరు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉన్నత స్థాయి నాయకులకు ఈ సంఘటన వారికి తలనొప్పిగా తయారైంది. అసలే రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్నా తరుణంలో మండల స్థాయిలో ఒకే పార్టీలో ఉంటూ వర్గ పోరు కు దారితీసే విధంగా చర్యలకు పాల్పడడం తో టిఆర్ఎస్ పార్టీ గమ్యం ఎటు వైపు అనే కోణంలో పార్టీ పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. ఇదే అదనుగా భావించిన ప్రతిపక్ష నాయకులు వారిని పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఫ్లెక్సీల గోల మండలంలో హాట్ టాపిక్ గా మారింది.

## అస్తవ్యస్తంగా కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులు, ప్రజల ఇక్కట్లు

**కరీంనగర్ జూన్ 16 (ప్రజామంటలు):** కరీంనగర్ లోని రూరల్ పోలీస్ స్టేషన్ కూడలి వద్ద కరీంనగర్ నియోజకవర్గం తెలుగుదేశం పార్ట్, కో ఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య ఆధ్వర్యంలో పగిలిన మంచి నీటి పైపు లైన్ ద్వారా త్రాగు నీరు వృధా పోతున్నందుకు నిరసనగా నిరసన ధర్నా కార్యక్రమం పెద్దఎత్తున



నిర్వహించడం జరిగినది. ఆ నీటిలో కళ్యాడపు ఆగయ్య తోపాటు, ఎర్ర వెల్లి రవిందర్ లు ఈత కొట్టినారు, ఆ ప్రాంతమంత హల్ చల్ చేసినారు. దారి వెంట పోతున్న ప్రజలు అందరు అవాక్ ఐపోయినారు. ఈ సంధర్భంగా కళ్యాడపు ఆగయ్య మాట్లాడుతూ గహాగాపైపు లైన్ పగిలి 25 రోజులు గడుస్తున్న పాలకవర్గం కానీ, నగర మేయర్ గాని, నగరపాలక సంస్థ కమిషనర్ గాని నేటివరకు దానిని పట్టించుకోకపోవడం, కనీసం మరమ్మత్తులు చేయక పోవడం సిగ్గు చేటైన విషయం, వారి అసమర్థత పాలనకు ఇదొక నిదర్శనం. గత 25 రోజుల నుండి రోజు వేలకొలది లీటర్ల మంచి నీరు కాకుండ, లక్షల కొలది శుద్ధ జలం వృధాపోతున్న పట్టించుకోనే నాధుడే కరువై పోవడం నగర ప్రజల దురదృష్టం. రోజు వారీ లీకేజీ అవుతున్న నీటితో అప్రాంతం అంత చెరువులా తయారైనది. ప్రజలు అనేక మంది అందులోపడి ప్రమాదాలకుగురి అయ్యారు. ఇప్పటికైనా పాలక వర్గం కళ్ళు తెరచి మంచి నిటివృధాను అరికట్టి నగర ప్రజలకు మేలుచేయాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పక్షాన కోఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కళ్యాడపు ఆగయ్య, ఎర్రబెల్లి రవీందర్, ఏ. కిషన్, ఎస్. రాజేశం, చేవూరి నరసింహచారి.మిట్టపెల్లి శ్రీనివాస్, ఎర్రవెల్లి వినీతు, ఇట్టే మల్లేశం, ఏడెల్లి లక్ష్మణ్, మేకల రాయమల్లు, దయ్యాలు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## 108 అంబులెన్స్ను తనిఖీ చేసిన విజేందర్

**వేలేరు జూన్ 16 (ప్రజామంటలు):** వేలేరు మండలం కేంద్రంలోని గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 పనితీరు తెలుసుకోవడానికి 108 జిల్లా అధికారి విజేందర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అంబులెన్స్ యొక్క రికార్డులు మరియు పరికరాల పని తీరును పరిశీలించారు. వేలేరు 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ విద్యాసాగర్, లింగమూర్తి, దినేష్ మరియు పైలెట్స్ దయాకర్, రహీమ్ ఉద్దీన్, బిక్షపతి యొక్క పనితీరు సంతృప్తికరంగా ఉందని వ్యక్తం చేశారు. అనంతరం విజేందర్ మాట్లాడుతూ.... వేలేరు మండల ప్రజలు ఏ అత్యవసర ప్రమాదాలు అయినా మరీ ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు 108 సేవలను తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు.

## యూత్ కాంగ్రెస్ నేత మర్రి పురురవరెడ్డి

### బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్ జూన్ 16 (ప్రజామంటలు):** దివంగత మాజీ సీఎం, మాజీ గవర్నర్ మర్రి చెన్నారెడ్డి పెద్ద కుమారుడు, టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మర్రి రవీందర్ రెడ్డి 80 వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర



యూత్ కాంగ్రెస్ నాయకులు మర్రి రవీందర్ రెడ్డి దంపతులు బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దనాన్న మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, ప్రజా సేవలో నిమగ్నం కావాలని, భావి తరాల నాయకులకు దిశానిర్దేశం చేయాలని వారు ఆకాంక్షించారు. ఈసందర్భంగా అమ్మవారి ఆశీర్వచనాలను వేదపండితులు రవీందర్ రెడ్డి, పురురవరెడ్డి దంపతులకు అందచేశారు.



జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఎల్.ఎం. కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్ 1,2,3,4 మరియు ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల శిక్షణ తరగతులను కొప్పుల ఈశ్వర్ సతీమణి ఎల్.ఎం. కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఛైర్ పర్సన్ స్నేహలత, వారి కుమార్తె నందిని పరిశీలించి, బోధన, భోజన వసతులను అడిగి తెలుసుకున్నారు.



పట్టణ ప్రగతి పర్యటనలో జనగామ రైల్వే స్టేషన్ రోడ్డు, పాత బీట్ బజార్ లో పర్యటన. వ్యాపారస్తులతో మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ చెత్తను వ్యర్థాలను రోడ్డు మీద వేయొద్దని, ఇంటికి వచ్చే ఆటో గానీ ట్రాక్టర్ లో వేయాలన్నారు. పాల్గొన్న 27 వార్డు ప్రత్యేక అధికారి జితేందర్ రెడ్డి, మున్సిపల్ అధికారి మంద లక్ష్మి, లైన్ మెన్ ఏల ప్రదీప్, ఆర్.పి. నాగమణి, వార్డు సభ్యులు లగిశెట్టి వీరలింగము, ఎర్రం ప్రసాద్, శ్రీనివాస్.



భీమదేవరపల్లి 5వ, విడత పల్లెప్రగతిలో భాగంగా గురువారం పత్తి పంట వేద్దాం - లాభాలు సాధిద్దాం పోస్టర్ ను రత్నగిరి, మాణిక్యపూర్, గాంధీనగర్ గ్రామాల్లో గ్రామ ప్రజల సమక్షంలో ఆవిష్కరించిన వ్యవసాయ అధికారులు



ఆయుష్ టీమ్ ఆధ్వర్యంలో జూన్ 21న, హనుమకొండలో నిర్వహించే, 8 వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనాలని హనుమకొండ జడ్పీ చైర్మన్ డా. మారపల్లి సుధీర్ కుమార్ ను వారి కార్యాలయంలో కలిసి ఆహ్వానించినట్లు తెలిపిన భీమదేవరపల్లి మండల ములుకనూర్ హెూమియో ఆసుపత్రి వైద్యురాలు డా. గీతారెడ్డి

# కెసిఆర్ లాఠీకి దెబ్బలెక్కువ!

ప్రాజెక్టులే కావచ్చు..పరిశ్రమలే కావచ్చు.. వాటికి ఇచ్చే భూముల కోసం ప్రజలు త్యాగాలు చేయాల్సిందే ! తన్నులు తినాల్సిందే.. సర్వం కోల్పోయి రోడ్డున ప డా ల్సిందే.. దే శం లో అప్పుడూ..ఇప్పుడూ..ఇదే జరుగుతోంది. భూసేకరణ అనగానే లాఠీలు విరగాల్సిందే! ప్రజల వీపులు పగలాల్సిందే.! బలవంతంగా భూములు గుంజుకోవాల్సిందే.. రైతులను, ప్రజలను మోసం చేసి బలవంతం భూసేకరణ చేయాల్సిందే.. దేశం యావత్తూ ఇదే తంతు జరుగుతోంది. మూటాముల్లె సర్దుకుని ప్రభుత్వం వారిచ్చిన జాగాల్లో మళ్లీ గుడిసెలు వేసుకోవడం ..తమ మానాన తాము బతకడం అలవాటుచేసుకోవాల్సిందే. ప్రాజెక్టులు కట్టుకుని.. కంట్రాక్టర్లకు దోచిపెట్టిన పాలకులు భూములిచ్చిన రైతుల త్యాగం మరువలేనిదని ఓ నిట్టూర్పు మాటతో తమ బాధ్యతను విస్మరిస్తున్నారు. ప్రజలకోసం..ప్రజల ఆకాంక్షల మేరకు..ప్రజల బాగు కోసం ఏర్పడ్డ తెలంగాణలో కూడా ఇందుకు పరిస్థితి భిన్నంగా లేదు. ఇక్కడా కాంట్రాక్టర్లకు మేలు జరిగిందే తప్ప రైతులకు, ఊళ్లు వదిలిన ప్రజలకు ఎక్కడా మేలు జరగలేదు. మాటలు మాత్రం తీయగా చెప్పి వారిని మోసపుచ్చి భూములు గుంజుకోవడమే జరిగింది. కెసిఆర్‌ను ప్రజలంతా బాగా నమ్మారు. దగాపడ్డ తెలంగాణలో కన్నా ఇప్పుడు తమ బతుకు బాగుపడతాయని భావించారు. ప్రాజెక్టులు కడితే వారికి పరిహారంతో పాటు ఆవాసం మంచిగా ఇస్తారని భావించారు. భూములకు భూములు ఇవ్వకున్నా మరోచోట ఎకరానికి అర ఎకరమైనా కొనుక్కునే వీలు కలిగేలా పరిహారం ఇస్తారని భావించారు. కానీ కెసిఆర్ కూడా మిగతా ప్రభువులకన్నా తక్కువేమీ తినలేదని నిరూపించుకున్నారు. మల్లన్న సాగర్ కావచ్చు..కొండపోచమ్మ కావచ్చు..గౌరవెల్లి కావచ్చు..భూములు ఇచ్చి,గ్రామాలను నీటిలో ముంపునకు వదులుకున్న ప్రజలు మాత్రం అష్టకష్టాలు పడుతున్నారు. తెలంగాణలో ఇంత దారుణంగా భూసేకరణ జరుగుతందని బహుశా ఎవరు కూడా ఊహించలేదు. లక్షల కోట్లు అప్పు చేస్తున్న ప్రభుత్వం సామాన్య రైతులకు, ప్రజలకు ఇంత దగా చేస్తుందని ఎవరూ అనుకోలేదు. నిజానికి భూములు ఇచ్చిన రైతులకు, ముంపు గ్రామాల ప్రజలకు గౌరవ ప్రదమైన జీవితం గడిపేలా చేయాలి. కానీ మాటల్లో ఇవన్నీచేసి..లాఠీలతో దెబ్బలు కొట్టించి, బూటుకాళ్లతో తన్నులు తినిపించి..అంతా బాగుందని ప్రచారం చేసుకోవడం ఉద్యమ నేతగా చెప్పుకుంటున్న కెసిఆర్‌కు మంచిదా అని ఆలోచించాలి. ప్రజల శాపనార్థాలు ఎప్పుడూ మంచిది కాదు. వారి వేదనాభరిత జీవితంలో నుంచి వచ్చే తిట్లు కావచ్చు..ఏడుపులు కావచ్చు..ఎప్పుడో ఒకప్పుడు దహించక మానవు. నిజానికి పథకాల పేరుతో ఓట్ల వేటలో పడి పప్పు బెల్లాలకు పందేరం చేసే బదులు భూసేకరణలో సర్వం కోల్పోతున్న వారికే అగ్రతాంబూలం ఇవ్వాలి. వారికే ఓ రూపాయి ఎక్కువ ముట్టచెప్పాలి. అలా కాకుండా చేయడం వల్లనే ఇవాళ ప్రాజెక్టుల్లో భూములను, ఇళ్లను కల్పోతున్నవారు కన్నీరు పెట్టుకుంటున్నారు. రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. తెలంగాణలో భూముల ధరలు పెరిగాయని, ఎక్కడా 30,35 లక్షలకు తక్కువ ఎకరం లేదని పదేపదే వల్లె వేస్తున్న కెసిఆర్ వీరికి ఆమేరకు పరిహారం ఇచ్చారా అన్నది ఆలోచించాలి. వారని హృదయవేదన వినాలని ఏనాడైనా కనీసం ఆలోచించి ఉంటే వారికి ఈ కష్టాలు వచ్చేవి కావు. తానూ ఓ సామాన్యుడిగానే ఇవాళ తెలంగాణ సిఎంగా ఎదిగానని ఆలోచించి ఉంటే వారికి కష్టాలు, కన్నీళ్లు, లాఠీల దెబ్బలు తినాల్సి వచ్చేది కాదు. కోర్టుల చుట్టూ పరిహారం కోసం తిరగాల్సి వచ్చేది కాదు. జైళ్లకు వెళ్లాల్సి వచ్చేది కాదు. తాజాగా గౌరవెల్లి నిర్వాసితుల గోడు అలాంటి వేదనాభరిత కథగానే చూడాలి. రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్, బీజేపీ గౌరవెల్లి ప్రాజెక్టును అడ్డుకొనే ప్రయత్నాలు చేస్తున్నాయని



ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలు ఫక్తు రాజకీయ నింద తప్ప మరోటి కాదు. తానో గొప్ప ట్రబుల్ షూటర్ అని చెప్పుకునే లేదా చెప్పించుకునే హరీష్ రావుకు తెలంగాణ నేపథ్యం తెలియనిదా.. గౌరవెల్లి రిజర్వాయర్ సంఘటనపై ఎందుకు ఆందోళన జరుగుతుందో తెలియదా ? హుస్నాబాద్ ప్రాంత రైతాంగానికి నీళ్లు రావొద్దని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించడం ద్వారా సమస్యను పక్కదారి పట్టించే నాయకుడిగానే ఆయన మాట్లాడారు. రాజకీయనేతగానే మాట్లాడారు తప్ప రైతుల కన్నీరు తెలిసిన నేతగా మాట్లాడడం లేదు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ జలాశయం పనులను ఇలాగే అడ్డుకొన్నారని, ప్రజలను రెచ్చగొట్టి అధికారులపై తిరగపడేలా చేసి తప్పుకొన్నారని ఆరోపించడంలో నిజంలేదు. ఒక్కో రైతును కలిస్తే..వారి గోడు వినే ఓపికే ఉంటే కన్నీటి కథలు పుస్తకాలుగా రాయొచ్చు. సీఎం కేసీఆర్‌కు, టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని ఆ పార్టీలు ఓర్వలేక పోతున్నాయని మంత్రి అంటున్నారు. నిజానికి మంచి చేసివుంటే..మంచి జరిగి ఉంటే రైతులు రోడ్డెక్కుతారా అన్నది ఆలోచించాలి. వారిని జైళ్లలో పెట్టడం కాదు. బెదిరించడం కాదు...లాఠీలు ఝళిపించడం కాదు... భిన్నంగా ఆలోచించాలి. సిఎం కెసిఆర్ ఎందుకు స్పందడం లేదో చెప్పాలి. జాతీయ రాజకీయాలతో ప్రజలను ఉద్ధరిస్తాననని , దేశాన్ని బాగు చేస్తానని చెప్పడం కాదు..ఇక్కడి నుంచే అంటే తెలంగాణ నుంచే ఆ బాగు మొదలు పెట్టాలి. కూట్లో రాయి తీయలేనోడు..ఏట్లో రాయి తీస్తాడన్న సామెతలా మనం ఉండరాదు. మన నేపథ్యం వేరు. మన ఆకాంక్షలు వేరు. ప్రజలకు మేలు జరిగితే..రైతులకు న్యాయం జరిగితే విపక్షాలు వేలు పెట్టడానికి కూడా అవకాశం రాదు... ప్రజలు కాని, రైతులు కానీ సందివ్వరు. ఈ విషయం కెసిఆర్‌కు తెలియంది కాదు. ప్రజలను ఊకదంపుడు ఉపన్యాసాలతో మభ్య పెట్టడం, మోసపుచ్చడం సులువు కావచ్చు.. కానీ దాని ఆగ్రహజ్వాల తరవాత దహించి వేస్తుందన్న భయం కూడా ఉండాలి. తన కడుపు నిండితే దరిద్రం బాసే..అన్న సామెతలా మన పని అయితే చాలన్న భావన ఎప్పటికీ మంచిది కాదు. ప్రజలను,రైతులను ఆదుకుంటే వచ్చే సంతృప్తి మాటల్లో చెప్పలేం. ప్రజలు నమ్మి వెన్నంటి ఉంటే ఏ విపక్షం కూడా ఏమీ చేయలేదు. అలా కాకుండా ప్రతిపక్షాల ట్రాప్‌లో పడొద్దని గౌరవెల్లి నిర్వాసితులకు మంత్రి హితవు పలికిన తీరు చూస్తే..సమస్యను వారి కోణంలో చూడడం లేదని అర్థం అవుతోంది. బాధితులతో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని , 2013 పునరావాస చట్టం ప్రకారం ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం కాదు..ఇచ్చి తీరాలి. బాధితుల జాబితా ముందు పెట్టుకుని మంత్రి హరీష్ రావు ఒక్కో బాధితుడితో నిజాయితీగా మాట్లాడాలి. నిర్వాసితుల విషయంలో ప్రభుత్వం సానుభూతితో కాకుండా బాధ్యతగా, వారి హక్కుగా ఆలోచించాలి. హుస్నాబాద్ నియోజకవర్గానికి గోదావరి జలాలు రాకుండా చేయటమే కాంగ్రెస్, బీజేపీ లక్ష్యమని చెప్పడంలో ఎలాంటి లాజిక్కు లేదు. ఒక మంచి జరిగితే ప్రజలు స్వచ్ఛందంగా సహకరించేందుకు సిద్దంగా ఉంటారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయితే లక్ష కుటుంబాలు లాభపడతాయని చెప్పడం కాకుడా చేతల్లో చూపాలి. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితుల గాథలను కూడా వినాలి. అధికారుల నివేదికలు, సమాధానాలతో పాటు బాధితుల గోడుకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా తెలంగాణ ఆకాంక్షలకు అద్దం పట్టాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# మరక మంచిదే

చందు రోజు లాగే బడికి బయలుదేరి నడుచుకుంటూ వస్తున్నాడు.త్రోవలో ఒక జామ చెట్టు ఉంది.ఆ జామ చెట్టు క్రింద రాజుని చూసాడు చందు.రాజు అంటే చందుకు అసలు పడదు .రాజుని మాస్టారి దగ్గర దొంగగా ముద్ర వేయిస్తే కానీ నా మనసు కుదుటపడదు అని అనుకున్నాడు.

అంతకు రెండు రోజుల ముందు నీలిమ వాళ్ళ నాన్న వచ్చి "మా జామకాయలు మీ స్కూల్ పిల్లలు తెంపేస్తున్నారు వారిని మందలించండి" అని ఫిర్యాదు చేసి వెళ్లారు.

ఇదే మంచి సమయం అనుకొని " జామకాయలు రాజు తెంపడం నేను నా కళ్లారా చూశా" అని టీచర్ గారికి చెప్పాడు చందు .

రాజుని లేపి "జామ చెట్టు క్రిందకు వెళ్ళావా" అని టీచర్ అడిగారు.వెళ్ళాను టీచర్ అని రాజు అన్నాడు.అయితే నీవేనా రోజూ కాయలు కోస్తున్నావు" అని టీచర్ బెత్తం తీసారు."నేను జామకాయలు కోయలేదు.నా బంతి ఆ చెట్టు క్రిందకు వెళితే తెచ్చుకోవడానికి వెళ్ళాను టీచర్.అసలు ఆ చెట్టుకి కాయలే లేవు టీచర్" అని రాజు అన్నాడు.

"వాళ్ళ నాన్నే నా దగ్గరకి వచ్చి పిర్యాదు చేసాడు రెండు రోజుల క్రితం.అంటే నీలిమ వాళ్ళ నాన్న చెప్పింది అబద్ధం అంటావా" అని టీచర్ కేకలు వేశారు."దేవుడు మీద ఒట్టు నా మాట నమ్మండి టీచర్" అని రాజు ఏడుస్తున్నాడు.

టీచర్ నీలిమను లేపి "ఏమి నీలిమ మీ చెట్టుకి కాయలు లేవా' అని అడిగారు ."అవును టీచర్ నిన్ననే కాయలన్నీ కోయించి మా నాన్న సంతలో అమ్మేశాడు" అని నీలిమ అన్నది.

చందుని లేపారు టీచర్ గారు."చందూ నిజం చెప్పు" అని గద్దించారు.చందు భయంతో లేచి "రాజు చెట్టు క్రింద ఉండడం చూశాను. తెంపుతున్నట్లు చూడలేదు టీచర్" అని గజ గజ వణుకుతూ చెప్పాడు.

ఇంతలో శ్యాము,పవన్ బురదను అంటించుకుని వచ్చారు."శ్యాము నా బట్టల మీద బురద జల్లాడు" అని ఏడుస్తూ పవన్ చెప్పాడు.శ్యాము చేతులు బట్టలు నిండా కూడా



మరకలే.

అప్పుడు టీచర్ గారు "చూసావా చందూ! పవన్ మీద బురద జల్లాలి అని శ్యాము అనుకున్నాడు కానీ శ్యాము బట్టల నిండా మరకలే. అంటే మనం ఎవరికైనా చెడు తలపెట్టాలని అనుకుంటే మనకు కూడా హాని జరుగుతుంది. నీవు చేసిన పని కూడా అదే.రాజును చెడ్డవానిగా చేయాలనుకున్నావు. కానీ నీవే తప్పుకు దొరికిపోయావు. మీరు మంచి చేస్తే మంచి జరుగుతుంది చెడు చేస్తే చెడు జరుగుతుంది గుర్తుపెట్టుకొని మసలుకోండి" అని చందుని,శ్యాముని మందలించారు టీచర్ గారు.

ద్వారపురెడ్డి. జయరాం నాయుడు
కైకలూరు, ఏలూరు జిల్లా

# ఇట్లు భాషా సేవకుడు... తిరుమల రామచంద్ర

## జూన్ 17... తిరుమల రామచంద్ర జయంతి

పండితుల సొత్తుగా భావించబడే సాహిత్యాన్ని ప్రజాపరం చేయాలనే లక్ష్యంతో, లక్ష్య సిద్ధి కోసం యావజ్జీవం పాటుపడ్డారు తిరుమల రామచంద్ర. తెలుగు సాహిత్యంలో పత్రికా రంగాలలో ఆయన ప్రాతః స్మరణీయులు. ప్రాకృత, సంస్కృతాంధ్ర సారస్వతాల్లో నిష్ణాతునిగా, ద్రావిడ భాషల పరిశోధకునిగా విశిష్ట సేవలందించారు. స్వాతంత్ర్య సమర యోధునిగా, మద్రాసు కుట్రకేసులో ముద్దాయిగా స్వాతంత్ర్య పోరాట కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. సరళమైన, సలక్షణమైన, సహజ సుందరమైన తెలుగు భాషకు పట్టంకట్టి, భావి తరాలకు ముఖ్యంగా పత్రికా రచయితలకు మార్గదర్శకులయ్యారు. తిరుమల రామచంద్ర స్వయాన వరిష్ఠ పత్రికా రచయిత మాత్రమే కాదు, జగమెరిగిన పండితులు, పరిశోధకులు, విమర్శకులు, బహు భాషావేత్త, బహు గ్రంథకర్త, పత్రికా రచయితగా ఆయన చేసిన భాషాసేవ అనన్య సామాన్యం.

మాతృభాష తెలుగుతో పాటు కన్నడ, తమిళ, సంస్కృతం, ప్రాకృతాది భాషల్లో ప్రావీణ్యం కలిగిన బహు భాషావేత్త. రకరకాల వృత్తులు చేసి, వివిధ అనుభవాలు సంపాదించి విస్తృత లోకానుభవ శాలి ఐన రామచంద్ర తనను తాను వినమ్రంగా భాషా సేవకుడు అని అభివర్ణించు కునేవారు. బిరుదులు, అవార్డులు, గౌరవ డాక్టరేట్లు ఎన్ని వరించినా కలకత్తా సర్వభాషా పత్రకార్ సమ్మేళనంలో స్వీకరించిన "పత్రకార్ శిరోమణి" అనే బిరుదొక్కటే తమ పేరు ముందు రాసుకోడానికి ఇష్టపడేవారు.

లాహోర్ విశ్వవిద్యాలయ గ్రంథాలయంలో ఏడాదిపాటు పనిచేసి తెలుగు, కన్నడ, తమిళ, మళయాల తాళపత్ర గ్రంథాలు వెయ్యింటికి వివరణ సూచీ తయారు చేశారు. అనంతపురం జిల్లా ధర్మవరం తాలూకా రేగటిపల్లె లో 1913, జూన్ 17న జన్మించిన రామచంద్ర హంపీ శిథిలాలలోని గ్రామమైన కమలాపురంలో తన బాల్యం గడిపారు. ఆయన విజయనగర సామ్రాజ్యంలో నివసించిన తాతాచార్యుల వంశీయులు. సంస్కృత భాష, శాస్త్రాలను గురు శుశ్రూష చేసి నేర్చుకోవడం ప్రారంభించాక కారణాంతరాల వల్ల తిరుపతిలోని కళాశాలలో చేరారు. తెలుగు, సంస్కృతాలలో విద్వాన్ గా, హిందీలో ప్రభాకరగా పట్టాలు పొందారు.

స్వాతంత్ర్య సమర యోధునిగా మద్రాసు కుట్ర కేసులో ముద్దాయిగా స్వాతంత్ర్య సమరంలో పాలుపంచు కున్నారు. తిరుపతిలో చదువు తున్నపుడు సత్యాగ్రహంలో పాల్గొని ఏడాది జైలు శిక్ష అనుభవించారు. సహాయ నిరాకరణ సభల కోసం మార్చింగ్ సాంగ్స్ రాశారు. ద్వితీయ ప్రపంచ యుద్ధ కాలంలో సైన్యంలో హవల్దార్ గుమాస్తాగా ఆఫ్ఘనిస్థాన్, బెలూచిస్థాన్, సరిహద్దుల్లో పని చేశారు. ఆ ఉద్యోగాన్ని ఆత్మ గౌరవానికి భంగం కలిగిన కారణంగా విడిచి పెట్టిన రామచంద్ర ఆ సమయంలోనే ఉత్తర భారత దేశంలో విస్తృతమైన పర్యటన చేశారు. ఉమ్మడి పంజాబులో భాగమైన లాహోర్ పట్టణంలో కొందరు మహా పండితులను, పంజాబు పల్లెల్లో భారతీయ గ్రామీణ జీవితం, మొహెంజదారో, హరప్పా ప్రాంతాల్లో ప్రాచీన నాగరికతా చిహ్నాలను దర్శించారు.



వేటూరి ప్రభాకర శాస్త్రికి ఏకలవ్య శిష్యునిగా చెప్పుకున్న తిరుమల రామచంద్ర, విద్వాన్ విశ్వం వంటి సహాధ్యాయులతో పనిచేశారు. అనంతరం ఢిల్లీ వచ్చి డెయిలీ టెలిగ్రాఫ్ ఆంగ్ల పత్రికలో చేరి పాత్రికేయ వృత్తిలో స్థిరపడ్డారు. 1944 లో పత్రికా రంగంలో పనిచేశారు. తొలుత తెలంగాణ పత్రికలో పనిచేసి తర్వాత మీజాన్ లో చేరి ఆ పత్రిక సంపాదకుడు అడవి బాపిరాజు శిష్యరికంలో రాటుదేలారు. సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల దంపతులతో ఏర్పడిన సాన్నిహిత్యంతో సోషలిష్టు భావజాలానికి దగ్గరయ్యారు. ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి, హిందుస్తాన్ సమాచార్ లలో వివిధ హోదాలలో పనిచేశారు. భారతి మాసపత్రిక ఇన్ చార్జ్ ఎడిటర్ గా పనిచేసిన కాలంలో దేవరకొండ బాలగంగాధర తిలక్ వ్యాసం ప్రచురించిన కారణంగా తలెత్తిన భేదాభి ప్రాయాలతో రాజీనామా చేశారు. నార్ల వెంకటేశ్వరరావు తో విభేధించి ఆంధ్రప్రభలో ఉద్యోగం వదులు కున్నారు.

పరిశోధన అనే ద్వైమాస పత్రికకు సంపాదకత్వం వహించి 1953–1956 మధ్య కాలంలో ప్రచురించారు. రామచంద్ర కొన్ని వందల వ్యాసాలు సమీక్షలు రాశారు. "హైదరాబాద్ నోట్ బుక్" వంటి 15 శీర్షికలు నిర్వహించారు. సత్యాగ్రహ విజయం నాటకం, రణన్నినాదం గీతాన్ని సంస్కృతంలో రాశారు. తిరుమల రామచంద్ర తన 84 ఏళ్ళ జీవితంలో అర్ధ శతాబ్ది పత్రికా రచనకే అంకితమైనారు. తెలుగు నాట, భారతావనిలో ప్రసిద్ధులైన కవిపండితులు, కళాకారులు, భాషావేత్తలు, తత్త్వ చింతకులు అయిన ప్రతిభా శాలురు అనేక మందిని ఆయన ఇంటర్వ్యూ చేశారు. సుమారు 50 పుస్తకాల దాకా ఆయన రచనలు అచ్చైనాయి.

'మన లిపి – పుట్టు పూర్వోత్తరాలు' భాషా చరిత్రకే తలమానికం. ఇతర భాషలలో కూడా ఇలాంటి రచన లేదని" ఆంధ్ర విశారద తాపీ ధర్మారావు కితాబు ఇచ్చారు. ఆయన ప్రకటించిన 'లలిత విస్తరం' బౌద్ధ వాఙ్మయం నుంచి ఆధునిక భారతీయ భాషలలో తొలి అనువాదం. మహాయాన బౌద్ధ సంప్రదాయానుసారం రాసిన బుద్ధుని జీవిత చరిత్ర ఇది. భారత దేశంలో మొట్టమొదటి లౌకిక వచనంగా దీన్ని పేర్కొన్నారు. క్షేమేంద్రుడి 'అవధాన కల్పలత'ను కూడా ఆయన అనువదించారు. తెలుగులో వీరిదే తొలి అనువాదం.

చిన్నతనం లోనే భారత దేశపు సాంస్కృతిక వైశాల్యాన్ని దర్శించిన రామచంద్ర ఆ కారణంగా తన దృక్పథంలో ఏర్పడ్డ సమ్యక్ దృష్టి, సంస్కృతి పట్ల ప్రేమను జీవితాంతం నిలబెట్టు కున్నారు. నార్ల వెంకటేశ్వరరావుతో విభేదాలు, "భారతి" పత్రికలో ఒక వ్యాసం గురించిన వివాదాలు వంటి సందర్భాల్లో రాజీనామాలు చేసి తన ఆత్మగౌరవాన్ని ప్రదర్శించారు. గాంధీని దర్శించారు. వారితో హరిజనోద్యమంలో పాల్గొన్నారు. ఖద్దరు దుస్తులు కట్టేవారు. నాస్తికునిగా, హేతువాదిగా ప్రకటించుకున్న ఆయనే దేవాలయంలో పూజ చేయడం, ఉన్నవ లక్ష్మీనారాయణ వద్ద సహాయకునిగా పౌరోహిత్యం వంటివి చేశారు. ప్రతి ఉత్తరంలోనూ "ఇట్లు భాషాసేవకుడు తిరుమల రామచంద్ర" అంటూ సంతకం చేసే రామచంద్ర భాషాసేవ లోనే జీవితాన్ని గడిపారు.

పత్రకార శిరోమణి, కళా సరస్వతి, మహా మహోపాధ్యాయ తదితర బిరుదులు ఆయనను వరించాయి.1991లో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, గుంటూరు జిల్లాశాఖ వారిచే అమరజీవి పులుపుల వెంకట శివయ్య సాహితీ సత్కారం, 1993లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం పొందారు. తెలుగు నుడికి బడికట్టి, తెలుగు అక్షర రమ్యతను జగతికి చాటిన పరిశోధన 'రాముడు', సారస్వత 'చంద్రుడు' తిరుమల రామచంద్ర 1997 అక్టోబరు 12న తమ 84వ ఏట హైదరాబాద్ లో చివరి శ్వాస వదిలారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## భూసేకరణ పూర్తి కాకుండానే వెట్‌రన్‌కు యత్నాలు

సిద్దిపేట,జూన్16 ): గౌరవెల్లి భూ నిర్వాసితులకు న్యాయం చేయడం కన్నా అక్కడ ట్రయల్ రన్ నిర్వహించాలన్న పట్టుదలే ప్రధానంగా కనిపిస్తోంది. స్వయంగా మంత్రి హరీష్ రావు కూడా ఈ విషయం ప్రస్తావించారు. ఎక్కడి నుంచో తెప్పించిన మోటర్లకు వారెంటీ అయిపోక ముందే వాటిని ఉపయోగించాల్సి ఉందన్నారు. ఈ క్రమంలోనే గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులు నష్టపరిహారం కోసం చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు పోలీసులు గ్రామాన్ని చుట్టుముట్టడం.. విద్యుత్ సరఫరా నిలిపివేసి, పలువురిని అరెస్టు చేయడం.. నిర్వాసితులకు, పోలీసులకు మధ్య తోపులాట.. పోలీసుల లాఠీచార్జ్‌తో తీవ్ర నిరసన వ్యక్తమైంది. దీనితో నిర్వాసితులు ఆందోళనను మరింత ముమ్మరం చేశారు. గౌరవెల్లి భూ నిర్వాసితులతో ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు జరిపిన చర్చలు సఫలమయ్యాయి. బుధవారం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మెట్టుబండల వద్ద మంత్రి హరీశ్‌రావు సమక్షంలో భూనిర్వాసితుల తో ప్రశాంత వాతావరణంలో చర్చలు జరిపారు.ఈ సందర్భంగా చర్చలకు వచ్చిన భూ నిర్వాసితులను మంత్రి సాదరంగా ఆహ్వానించారు. దాదాపు గంటసేపు నిర్వాసితుల డిమాండ్లను విన్న మంత్రి హరీశ్‌రావు.. సానుకూలంగా స్పందించి, తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రిజర్వాయర్ కోసం చైనా నుంచి మోటర్లు తెప్పించామని, మూడేండ్ల వరకు వాటికి వారంటీ ఉంటుందని, ఈ లోపు వెట్ రన్ నిర్వహించా లని, లేదంటే వారంటీ అయిపోయాక సమస్య వస్తే రాష్ట్ర ప్రభుత్వంపై కోట్ల భారం పడుతుందని వివరించారు. అందుకోసం సర్వే పనులు త్వరగా పూర్తి చేసేందుకు ఇంజినీర్లు, సిబ్బందిని గౌరవెల్లికి పంపగా, కొందరు అక్కడకు పోయి వారిని అడ్డుకొనే ప్రయత్నం చేశారని, అందుకే పోలీసులు అక్కడకు వెళ్లారని అన్నారు. కుడికాల్వ 45 కిలోమీటర్లు, ఎడమ కాల్వ 11 కిలోమీటర్లు పూర్తయిందని తెలిపారు. కాల్వలు పారితే చెరువులు, బావులు, కుంటలు నిండి జనం బతుకుతారని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కోసం 816 ఎకరాల భూసేకరణ పూర్తయ్యిందని, కేవలం 84 ఎకరాల భూమి సేకరణ జరగలేదని, వాళ్లు కోర్టుకు వెళ్తే వారి పరిహారం కోర్టులో డిపాజిట్ చేస్తామని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. 97.82 శాతం భూసేకరణ జరిగిందని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా గౌరవెల్లి నిర్వాసితులకు ఎకరానికి రూ.15 లక్షల పరిహారం ఇస్తున్నామని, భూసేకరణలో భాగంగా ఇప్పటికే రూ.200 కోట్లు చెల్లించామని వివరించారు. నిర్వాసితుల పరిధిలో 693 ఇండ్లు ఉండగా, అందులో 2015లో 683 ఇండ్లకు రూ.83 కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు. ఆర్‌అండ్‌ఆర్ కింద 937 కుటుంబాలను గుర్తించామని, ఇందులో 927 కుటుంబాలకు రూ.74.88 కోట్లు చెల్లించినట్టు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజక వర్గంలోని అక్కన్నపేట మండలం గూడాటిపల్లిలో 8.23 టీఎంసీల సామర్థ్యంతో గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టింది. ప్రాజెక్టు కాల్వ నిర్మాణం కోసం సర్వే పనులు జరుగు తున్నాయి. అయితే తమకు పూర్తి పరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలంటూ నిర్వాసితులు రెండు రోజులుగా పనులను అడ్డుకుం టున్నారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు పోలీసులు గూడాటిపల్లిలో మోహరించారు. విద్యుత్ సరఫరా నిలిపివేసి ఇళ్లలోని నిర్వాసితు లను అరెస్ట్ చేయడం మొదలుపెట్టారు. మహిళలు, కుటుంబ సభ్యులు పోలీసులను అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు లాఠీచార్జ్‌కి దిగి చెదరగొట్టడంతో.. పలువురికి గాయాలయ్యాయి. అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వాసితులు గూడాటిపల్లి నుంచి హుస్నాబాద్ వరకు పాదయాత్ర చేపట్టారు. హుస్నాబాద్ ఎల్లమ్మ గుడివద్ద పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడే బైఠాయించి ఆందోళనకు దిగారు. అధికారులు దిగివచ్చి అనుమతి ఇవ్వడంతో నిర్వాసితులు ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి నిర్వాసితులతో మాట్లాడారు. అరెస్టైన వారిని విడుదల చేయించారు. పోలీసులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయినా నిర్వాసితులు వెనక్కి తగ్గలేదు. హుస్నాబాద్ పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో, వంటావార్పు నిరసన చేపట్టారు.

## మూడేళ్ల పాలనలో 30 ఏళ్లు వెనక్కి

అనకాపల్లి,జూన్16 : వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ అధినేత చంద్రబాబు విరుచుకుపడ్డారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతుందని, రాష్ట్రంలో రివర్స్ పాలన కొనసాగుతుందని విమర్శించారు. మినీ మహానాడులో పాల్గొనేందుకు విచ్చేసిన సందర్భంగా అనకాపల్లిలో గురువారం చంద్రబాబు పర్యటించారు. అనకాపల్లి పార్లమెంట్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కన్యాకపరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నశించాలని అన్నారు. డ్రైవింగ్ సీటులో డ్రైవింగ్ రానివాళ్లు కూర్చుంటే ఎలా అని జగన్ పాలనపై మండిపడ్డారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. వైసీపీ ప్రజావ్యతిరేక పాలనపై ప్రతి ఇంటి నుంచి పోరాటం చేయాలని



పిలుపునిచ్చారు. పన్నులు, ఛార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలపై జగన్ పెను భారం మోపారని ఆరోపించారు. ఏపీలో సైకో పాలన నడుస్తుందని చంద్రబాబు నాయుడు అన్నారు. చోడవరం సభను విజయవంతం చేసిన కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ఔఃఖీ స్ఫూర్తితో మనం ప్రజల పక్షాన పోరాటాలు చెయ్యాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని కాపాడు కోవాలంటే క్విట్ జగన్, సేవ్ ఆంధ్రప్రదేశ్ నినాదంతో పని చెయ్యాలని సూచించారు.మూడేళ్ల జగన్ రివర్స్ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయిందన్నారు. డ్రైవింగ్ రాని వారిని సీట్లో కూర్చోపెడితే వెనక్కి తీసుకెళ్తారని..ఇప్పుడు జగన్ పాలన కూడా అలాగే ఉందని ఎద్దేవా చేశారు. నిన్న సభలో మనం పోలీసుల సమస్యలపై మాట్లాడితే పెండింగ్ నిధులు విడుదల చేశారని చెప్పారు. ఉద్యోగులు, పోలీసులకు సమస్యలు వస్తే కూడా మాట్లాడేది టీడీపీనేనని చెప్పారు. ఒక్క పోలీసుల నిధులే కాదు...అందరి బకాయిలు విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.అందరి లెక్కలు రాస్తున్నాం.... వేధింపులకు తిరిగి చెల్లిస్తామని చంద్రబాబు హెచ్చరించారు.

# నేటి యువత దుస్థితికి తప్పెవరిది?

### ఏ పత్రిక తిప్పి చూసినా- యేమున్నది గర్వకారణం

### ప్రతి పత్రిక్కవివర్గణ స్తర్వం- రకరకాల హత్యల పర్వం కాదరటే కనిపించేది- ఆడవాళ్ళపై అత్యాచారం

### మైనర్ బాలిక రేపుల కథనం

అవును-యిది నిజం-అంతే కాదు ఒకచేదు నిజం. సమాజానికి దర్పణం పట్టే వార్తాపత్రికలల్లో కనిపిస్తున్న ఘోర కథనాలు, మన సమాజం యెంత పతనావస్థకు చేరుకొందో చెప్పకనే చెబుతున్నాయి.. అయితే యీపతనావస్థకు కారకులెవరు ?. తప్పెవరిది? %--% ఎవరిని శిక్షించాలన్న ప్రశ్నలు ఉ ద్భవించినప్పుడు, రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వాలదే తప్పని ప్రతిపక్షాలంటుంటే%--%కాదు-కాదు- ప్రతిపక్షాలదే తప్పని ప్రభుత్వం- లేదు- లేదు- నేరాలను నియంత్రించలేని పోలీసులదే తప్పని కొందరు-అదికాదు పిల్లల పెంపకంలో లోపమని మరికొందరు, యిలా రకరకాలుగా వాదిస్తున్నారు.. వీటికి తోడన్నట్టుగా టి. వి చానళ్ళలో అరపులతో దద్దరిల్లే అర్థం-పర్థం లేని చర్చా కార్యక్రమాలు- కొన్ని సంస్థలు పెట్టే ప్రెస్ సమావేశాలు- ఎన్నో-ఎన్నెన్నో, యివన్నీ- యీ పతనానికి కారణం వివరించే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే యివేవీ ఉ ద్భవించిన ప్రశ్నలకు సరయిన సమాధానం చెప్పలేక పోతున్నాయి.వాస్తవంగాసమాజ%శీ% లోని యీ ఘోరాలకు నేరాలకు కారణం తెలుసుకోవాలంటే యీ వాదనల-చర్చల అవసరం అసలే లేదు. శేషప్ప కవి ప్రణీతమైన శ్రీ నరసి%శీ%హ శతకం లోని ఒక సీసపద్యం ఈ విషయం లో కార్య కారణ సంబంధాల్ని చక్కగా విశ్లేషిస్తూ యీ ప్రశ్నకు సమాధానమిస్తుంది. ఆ సీసం.

సీ. పసరంబు పంజైన, బసులకాపరి తప్పు,
ప్రజలు దుర్జనులైన ప్రభుని తప్పు,
భార్య గయ్యాళైన ప్రాణనాథుని తప్పు
తనయుండు దుడుకైన తండ్రి తప్పు
సైన్యంబు చెదిరిన సైన్యనాథుని తప్పు
కూతురు చెడుగైన మాత తప్పు
దంతి మదించ మావంతు తప్పు
తే. ఇట్టి తప్పులెరుంగక యిచ్చవచ్చి
నటుల మెలుగుదురిప్పుడీ యవని
జనులు
భూషణ వికాస! శ్రీధర్మపురి నివాస1
దుష్ట సంహార! నరసింహ! దురిత దూర!

పశువు విచ్చలవిడిగా తిరిగితే పసుల కాపరిది తప్పు. ప్రజలు దుర్జనులయితే ప్రభువుది తప్పు. భార్య గయ్యాళిగా మారితే భర్తది తప్పు. కొడుకు దుర్మార్గుడయితే తండ్రిది తప్పు.సైన్యం చెదిరితే సైన్యాధిపతి తప్పు. కూతురు చెడుగా ప్రవర్తిస్తే తల్లిది తప్పు. అశ్వం దురుసుగా మారితే అశ్వారోహకునిది తప్పు. ఏనుగు మదించి తిరుగుతున్నదంటే మావటిది తప్పు. ఇక యీ వాస్తవాలను తెలిసికోలేక యిష్టమొచ్చిన రీతిగా ప్రజలు మెలుగుతున్నారని శ్రీ నరసింహ స్వామికి మొరపెట్టుకుంటాడు కవి శేషప్ప.

అప్పుడెప్పుడో 18వ శతాబ్దంలో రచించబడ్డ యీ సీస పద్యాన్ని మన వర్తమానానికి అన్వయించుకుంటే అంతు చిక్కని మన ప్రశ్నలకు సమాధానం సులభంగా లభిస్తుంది. ప్రజలు దుర్జనులయితే ప్రభువు తప్పు. దీన్ని విశ్లేషిస్తే నేడు ప్రజల దుర్జనత్వం వివిధ రూపాల్లో గోచరిస్తుంది. అయితే , వీటన్నింటికీ మూల కారణం నిరుద్యోగం, ఆకలి, మద్యం. అంతేకాదు,వీటన్నింటినీ మించి యీ రోజున, యింటింటా ప్రవేశించిన ఇంటర్నెట్ అశ్లీలత, యివన్నీ సమాజ%శీ%లో జరిగే అకృత్యాలకు మూలకారణం. ఇంకా లోతుగా పరిశీలిస్తే, నిరుద్యోగం,ఆకలి వంటి సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపనప్పుడు, వాటి బాధితులు సంఘ వ్యతరేక శక్తులుగా మారితే తప్పు వారిదా? లేక సమస్యల్ని పరిష్కరించలేని ప్రభుత్వానిదా?

వాడ వాడలా మద్యం దుకాణాలకు అనుమతిస్తూ మద్యం ఆదాయం మీద ప్రభుత్వాలు అధారపడుతూ మద్యపానాన్ని ప్రోత్సహిస్తున్నప్పుడు, తప్ప తాగి, మద్యం మైక%శీ%లో యువత నేరాలు ఘోరాలు చెస్తుంటే తప్పు వారిదా? లేక మద్యపానాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వానిదా ?

ఆధునిక సమాజ%శీ% లో చిన్న పిల్లల చేతికి సెల్ ఫోన్లు కంప్యుటర్లు వచ్చి ప్రతి యింట్లో ఇంటర్నెట్ ప్రవేశం చేసిన యీ రోజుల్లో ఇంటర్నెట్లలో అశ్లీల చానళ్ళను ప్రభుత్వం నియంత్రించలేనప్పుడు, ఆ అశ్లీల చిత్రాల, వీడియోల ప్రభావంతో యువత అలోచనలు విషపూరితాలయి వారు మానభంగాలకు, దోపిడీలకు, హత్యలకు, పాల్బడుతున్నప్పుడు తప్పు యువతదా లేక ఇంటర్నెట్ అశ్లీలతను నియంత్రించలేని అసమర్థ ప్రభుత్వాలదా?

అందుకే ప్రజలు దుర్జనులయితే ప్రభువుదే తప్పన్న విషయం యీ రోజుకీ చక్కగా వర్తిస్తుంది.

భార్య గయ్యాళయిన భర్త తప్పు: ఇక- యీ విషయాన్ని పరిశీలిద్దాం. పురుషాహంకారంతో తప్పతాగి, యింటికొచ్చి భార్యనీ, పిల్లలని, చిదక బాదే భర్తను నిరోధించడంలో భార్య గయ్యాళ్ళిగా మారక తప్పదు. ఇందులో తప్పు పట్టవలసింది భర్తనే కాని భార్యను కాదు.

కొడుకు దుర్మార్గుదయితే తండ్రిది తప్పు:.




అవును యిది యీ రోజున కూడా వాస్తవం. కొడుకు మీద అంతులేని ప్రేమతో తండ్రి వాడికి అడిగినంత డబ్బిస్తూ,,వాణ్ణి నియంత్రించనప్పుడు, ఆ పిల్లవాడు ఆడబ్బుతో డ్రగ్స్ కొనుక్కొని మత్తులో విహరిస్తూ ఆ మత్తులో నేరాలు ఘోరాలు చేస్తుంటే తప్పు పిల్లవాడిదా ? లేక కొడుకు చేతికి అంతులేని డబ్బిస్తూ పిల్లవాడిని నియంత్రించలేని తండ్రిదా?. సమాధానం తండ్రిదేనని స్పష్టమవుతుంది.

సంపన్న వర్గానికి చెందిన ఒక తండ్రి తన మైనర్ కొడుకు పుట్టిన రోజు కానుకగా ఒక ఖరీదయిన కారును కొని కొడుక్కిస్తే, ఆకొడుకు రెచ్చిపోయి తప్ప తాగి లైసెన్స్ లేకుండా రోడ్ల మీద తిరుగుతూ, ప్రమాదాలు చేస్తూ,అమాయకుల ప్రాణాలు తీస్తూ,కొన్ని సందర్భాల్లో తన ప్రాణాన్ని పోగొట్టుకుంటుంటె, తప్పు ,మానసిక పరిపక్వత యింకా పొందని ఆ పిల్లవాడిదా లేక బాధ్యతా రహితంగా వ్యవరించిన తండ్రిదా ? తప్పు తండ్రిదేనని ద్యోతకమవుతుంది..

సైన్యం చెదిరితే సైన్యాధిపతి తప్పు.:. చెదరమంటే క్రమశిక్షణ లేకపోవడం. దీని ప్రాతిపదికన మన యునిఫాం సర్వీస్ లను పరిశీలిస్తే, యునిఫాం వ్యవస్థల లోని కింది స్థాయి కొందరు ఉద్యోగులు తమ యునిఫాం చూసుకొని గర్వంతో ప్రజల్ని భయ బ్రాంతుల్ని చేసి హింసిస్తూ, ప్రజాకంటకులుగా మారుతున్నప్పుడు తప్పు, తమ అధికారాలే తప్ప వాటి హద్దులు తెలియని ఆ కింది స్థాయి ఉద్యోగులదా? లేక - వారు కేవలం ప్రజసేవకులు మాత్రమేనని,వారికి అధికారాలు మాత్రమే కాదు, వాటికీ హద్దులుంటాయని వారికి వివరించి తెలియజేయనట్టి ఆ వ్యవస్థలోని ఉన్నతాధికారులదా ?నిశితంగా పరిశీలిస్తే తప్పు, పై అధికారులదేనని స్పష్టమవుతుంది. ఇక పద్యంలోని తక్కినాంశాలు వివరణ లేకుండనే సులభంగా అర్థమవుతాయి

అయితే-ఒక తప్పు జరిగితే ఆ తప్పుకు మూలకారణం గురించి ఆలోచించలేని సమాజంలోవున్న మనం, శేషప్ప కవి సందేశాన్ని అర్థం చేసుకోగలిగితే, ఆడవాళ్ళు అర్థరాత్రి నిర్భయంగా తిరుగగలిగే మహాత్ముడు కోరుకున్న సమాజం సాధ్యమవుతుంది. అంతవరకు,యీ సమాజం నేరాల్ని ఘోరాల్ని భరించక తప్పదు

- బసవరాజు నరేందర్ రావు
990 851 6549

## చలో రాజ్‌భవన్‌తో ట్రాఫిక్ ఇక్కట్లు

**పోలీసులు తీరుపై మండిపడ్డ గీతారెడ్డి**

హైదరాబాద్,జూన్16: రాజ్‌భవన్ వద్ద కాంగ్రెస్ నేతలు వీరంగం సృష్టించారు. పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించారు. విధుల్లో ఉన్న పోలీసులపై కాంగ్రెస్ సీనియర్లు చేయి చేసుకున్నారు. చలో రాజ్‌భవన్ పిలుపుతో అటువైపు వెళు న్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరిని పోలీసులు అడ్డుకున్నారు. పంజాగుట్ట ఎస్ఐ ఉపేంద్ర చొక్కా పట్టుకుని రేణుకా లాగారు. రేణుకాను అడ్డుకోబోయిన మరో మహిళా కానిస్టేబుల్‌పై కూడా ఆమె చేయి చేసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు వార్నింగ్ రెచ్చిపోయారు. పోలీసు స్టేషన్‌కు వచ్చి మరీ కొడుతానంటూ బెదిరించారు. రేణుకా చౌదరి ఎంత ఓవర్‌యాక్షన్ చేసిన పోలీసులు మాత్రం సంయమనం పాటించారు. మొత్తానికి రేణుకా చౌదరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు భట్టి విక్రమార్క నానా హంగామా సృష్టించారు. పోలీసులపై దుర్భషలాడారు. అక్కడ విధుల్లో ఉన్న వెస్ట్ జోన్ డీసీపీ జోయల్ డేవిస్‌ను భట్టివిక్రమార్క నెట్టేశారు. అయినప్పటికీ పోలీసులు సంయమనం పాటించి, ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

ఖైరతాబాద్ చౌరస్తాలో బైక్‌కు నిప్పు, ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. రాజ్‌భవన్ వైపుకు వెళ్లకుండా కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఆర్టీసీ బస్సు అద్దాలను కాంగ్రెస్ కార్యకర్తలు ధ్వంసం చేశారు. ఓ బైక్‌కు నిప్పు పెట్టారు. రెచ్చిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనలతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఖైరతాబాద్, రాజ్‌భవన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు పోలీసులు నానా కష్టాలు పడుతున్నారు. ట్రాఫిక్ జామ్ వల్ల ఉ ద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాహుల్ గాంధీపై ఈడీ అక్రమ కేసులు బనాయించే ప్రయత్నం చేస్తోందని మాజీ మంత్రి గీతా రెడ్డి తెలిపారు.ఈడీ విచారణ, నోటీసులకు వ్యతిరేకంగా తాము శాంతియుతంగా నిరసన చేస్తున్నామన్నారు. పోలీసులు ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టడంతో మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి పోలీసులతో వాగ్వాదానికి దిగారని వెల్లడించారు. మాజీ కేంద్ర మంత్రి అని కూడా చూడకుండా పోలీసులు అసభ్యంగా ప్రవర్తించారన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులపై పోలీసులు రెచ్చ గొట్టారన్నారు. దీంతో బస్సులు ఎక్కి నిరసన వ్యక్తం చేశారన్నారు. రాహుల్ గాంధీని అరెస్ట్ చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో బీజేపీ వాళ్ళు చూస్తారని గీతారెడ్డి హెచ్చరించారు.

## ఐదో ఏట ప్రవేశించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్

రంగారెడ్డి,జూన్16: ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారం స్ఫూర్తితో రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ విజయవంతంగా నాలుగు విడుతలను పూర్తి చేసుకుని ఐదో వసంతంలోకి అడుగుపెట్టింది. ప్రతిష్టాత్మక గ్రీన్ ఇండియా ఛాలెంజ్ 5వ విడుత కార్యక్రమాన్ని ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జగ్గీ వాసుదేవ్‌తో కలిసి ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శంషాబాద్ మండలం గొల్లూరు అర్బన్ ఫారెస్టులో వాసుదేవ్, సంతోష్ కుమార్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రంజిత్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## సర్కారీ బడుల బలోపేతానికి చర్యలు

మేడ్చల్ మల్కాజిగిరి,జూన్16: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మన పట్టణం- మన బడి కార్యక్రమాన్ని గురువారం పోచారం మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ బి.కొండల్‌రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడులను సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీ, అదనపు గదుల నిర్మాణం, మధ్యాహ్న భోజన షెడ్లు తదితర మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం7,300 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. తెలంగాణను ప్రగతి పథంలో నిలిపేందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి చెప్పారు. పోచారం మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలలో మన పట్టణం- మన బడి కార్యక్రమంలో భాగంగా కోటి ఇరవై మూడు లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేష్, వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు రాజశేఖర్, పోచమ్మ, సాయిరెడ్డి, శైలజ, బాల్‌రెడ్డి, మేనేజర్ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్రపతి అభ్యర్థికి కేసీఆర్ మద్దతు

**ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బతీసాడు**
**టీఆర్ఎస్, బీజేపీలు తోడు దొంగల్లా వ్యవహరిస్తున్నాయి**
**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శ**



జగిత్యాల,జూన్16: బీజేపీ రాష్ట్రపతి అభ్యర్థిని గెలిపించాలన్నదే కేసీఆర్ ఆలోచన అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. కేంద్రం పెట్టిన ప్రతి బిల్లుకు మద్ధతు తెలిపింది కేసీఆర్ కాదా? అని ఆయన ప్రశ్నించారు. టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తోడు దొంగల్లా వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. ఈ రెండు పార్టీల తీరు 'నువ్వు కొట్టినట్లుగా చెయ్.. నేను ఏడ్చినట్లు చేస్తా' అన్నట్లుంది అని ఆయన ఎద్దేశా చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మేథోమథన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని భావిస్తే బెంగాల్ సీఎం మమత బెనర్జీ ఏర్పాటు చేసిన మీటింగ్ కు మేము హాజరయ్యామని, అయితే కేసీఆర్ ప్రతిపక్షాల ఐక్యతకు విఘాతం కలిగించేలా వ్యవహరించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉంది కాబట్టి తాము రాలేదని చెప్పడం ఓ నాటకం అన్నారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ బిల్లు, త్రిబుల్ తలాక్ వంటి అనేక బిల్లులకు టీఆర్ఎస్ మద్దతిచ్చిందని గుర్తు చేశారు. జమ్మూకాశ్మీర్ లోని ప్రత్యేక పరిస్థితుల్లో వేర్పాటు వాదాన్ని నిర్మూలించేందుకు ఆర్టికల్ 370 ను తెస్తే మోడి దాన్ని తొలగించారని, ఆర్టికల్ 370 తొలగించడం వల్ల జమ్మూకాశ్మీర్ లో హింసాత్మక వాతావరణం నెలకొందని ఆరోపించారు. ముస్లింలను ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 10 ఏళ్ల పాలనలో వరికి మద్దతు ధరను 600 నుంచి 1650కి పెంచితే... మోడీ ఎనిమిదేళ్ల హయాంలో కేవలం 500 మాత్రమే పెంచారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు.

ధికారంలోకి వస్తే వంద రోజుల్లో చెరకు ఫ్యాక్టరీ తెరిపిస్తామని మొత్తానికే మూసేయించారు. ÷ఖఎం కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితమ్మ గురించి ప్రస్తావిస్తూ.. 'దొరసాని ఏడుందోగానీ, అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామి ఇచ్చి.. అధికారంలోకి రాగానే మొత్తానికే మూసివేయించారు..చక్కెర ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేసేందుకు, ఆస్తులను అమ్ముకునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోంది.. కవితను ఓడగొట్టారని మాట్లాడుతుండ్రు. బరాబర్ ఓడగొడతాం.. నువ్వేం చేసినవని గెలిపించాలి..' అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థి ఎవరైనా పార్టీ ఆదేశం మేరకు కార్యకర్తలు వారి గెలుపుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో అనుకున్న స్థాయిలో మనం పనిచేయడం లేదని గుర్తు చేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మనం తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాల అమలుతీరును, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్నపథకాల తీరును బేరీజు వేసుకోవాలని ప్రజలకు చెప్పాలని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరగకపోయినా... పెట్రోలు, డీజిల్ ధరుల విపరీతంగా పెంచారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు.

## మరోమారు కోరలు చాస్తోన్న కరోనా

**భారీగా పెరిగిన కేసుల సంఖ్య**
**12వేలు దాటినట్లు ఆరోగ్యశాఖ వెల్లడి**

న్యూఢిల్లీ,జూన్16: దేశంలో కరోనా వైరస్ మరోసారి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. మహమ్మారి విజృంభిస్తుండటంతో రోజురోజుకు పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. కరోనా మహమ్మారి అంతకంతకూ విస్తరిస్తోంది. తగ్గుముఖం పట్టిందనుకున్న కరోనా.. మరోసారి విజృంభిస్తోంది. గత కొన్ని రోజులుగా భారీగా కేసులు నమోదవుతున్నాయి. తాజాగా పాజిటివ్ కేసులు అమాంతం పెగిపోయాయి. గడిచిన 24 గంటల్లో దేశంలో 12,213 మంది కోవిడ్ బారినపడ్డారు. నిన్నటితో పోలిస్తే 38శాతం ఎక్కువ నమోదయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 26 తరువాత ఇంత భారీ స్థాయిలో కేసులు వెలుగుచూడటం ఇదే తొలిసారి. ఒక్కసారిగా కేసులు పెరుగుతుండటం దేశంలో నాలుగో వేవ్ ప్రారంభమైందా అనే అనుమానాలు రేకెత్తిస్తోంది. గత నాలుగు రోజులుగా 8 వేలకు పైగా కేసులు నమోదవుతుండగా, తాజాగా ఆ సంఖ్య 12 వేలు దాటింది. బుధవారం నాటికంటే ఇది 38.4 శాతం అధికం. యాక్టివ్ కేసులు కూడా 60 వేలకు చేరువయ్యాయి.రోజువారీ కేసులు ఒక్కసారిగా పెరుగుతుండటంతో మొత్త బాధితులు 4,32,57,730కి చేరారు. ఇందులో 4,26,74,712 మంది బాధితులు కోలుకున్నారు. ఇప్పటివరకు 5,24,803 మంది మరణించారు. మరో 58,215 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. కాగా, గత 24 గంటల్లో 11 మంది కరోనాతో మృతిచెందగా, 7624 మంది డిశ్చార్జీ అయ్యారని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. దేశంలో ఈ దఫా కూడా మహారాష్ట్ర కరోనా కేంద్రంగా మారింది. రాష్ట్రంలో ప్రతిరోజూ వేల సంఖ్యలో బాధితులు నమోదవుతున్నారు. కొత్తగా నమోదైన కేసుల్లో అత్యధికంగా 4,024 కేసులు మరత్వాడాలోనే ఉన్నాయి. ఇక



కేరళలో 3488, ఢిల్లీలో 1378, కర్ణాటకలో 648, హర్యానాలో 596, తమిళనాడులో 476 చొప్పున మోదయ్యాయి. కాగా, రోజువారీ పాజిటివిటీ రేటు 2.35 శాతానికి చేరుకున్నది. మొత్తం కేసుల్లో యాక్టివ్ కేసులు 0.13 శాతానికి చేరాయి. రికరీరేటు 98.65 శాతంగా, మరణాలు 1.21 శాతంగా ఉన్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 1,95,67,37,014 వ్యాక్సిన్ దోసులను పంపిణీ చేశారు. ఈ మేరకు కేంద్ర వైద్యారోగ్యశాఖ అధికారులు గురువారం హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. తృధికంగా మహారాష్ట్రలో 4,024, కేరళలో 3,488 కేసులు నమోదయ్యాయి. ఆ తరువాత స్థానాల్లో ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. ఒక్క ముంబైలోనే బుధవారం రెండు వేలకు పైగా కేసులొచ్చాయి. అయిదు నెలల తర్వాత అక్కడ ఇన్ని కేసులు కావడం ఇదే తొలిసారి. బుధవారం ఒక్క రోజు 1.21 లక్షల మంది టీకా తీసుకోగా.. ఇప్పటి వరకు 195 కోట్ల టీకా డోసులు పంపిణీ అయ్యాయి.

## మన గురుకులాలు దేశానికే ఆదర్శం

**మొదటిపేజీ తరువాయి..**

ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద సంఖ్యలో గురుకులాలను నెలకొల్పారని, 5 సొసైటీలలో కలిపి మొత్తం 981గురుకుల పాఠశాలలు నడుస్తున్నాయని తెలిపారు. వీటిలో సుమారు 6లక్షల మంది బాలబాలికలు చదువుతున్నారని, అందరికి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు పోషకాహారాన్ని అందిస్తున్నామని వివరించారు. రుక్మాపూర్ (కరీంనగర్ ) సైనిక్ స్కూల్, బీబీనగర్ ( బీబీనగర్) మహిళా సైనిక్ డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం మార్చి 27 ఎంట్రెన్స్ నిర్వహించగా,వాటి ఫలితాలను మంత్రి కొప్పుల ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ,ఎస్సీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ ఆధ్వర్యంలో నడిచే ఈ సైనిక్ స్కూల్, సైనిక్ డిగ్రీ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు చాలా బాగున్నాయని,ఒక మాటలో చెప్పాలంటే అద్భుతంగా ఉన్నాయని చెప్పారు. వీటిలో విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దుతున్నారని, వీరికి అత్యుత్తమ అవకాశాలు వస్తాయని,చక్కని భవిష్యత్తు ఉంటుందని మంత్రి కొప్పుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ అదనపు కార్యదర్శి హన్మంతునాయక్ ప్రవేశ పరీక్షలు,ఫలితాల గురించి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్, సొసైటీ సెక్రటరీ రోనాల్డ్ రాస్ లు విద్యార్థినీ, విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు, ఆశీస్సులు అందజేశారు.

**మైనారిటీల భద్రత, సంక్షేమం,ఉన్నతికి కేసీఆర్ చిత్తశుద్ధి: మంత్రి కొప్పుల ఈశ్వర్**

: క్రైస్తవులు, ముస్లింలతో పాటు మైనారిటీలందరి భద్రత,సంక్షేమం, ఉన్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్తశుద్ధితో ముందుకు



సాగుతున్నారని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మైనారిటీల సముద్ధరణకు కేసీఆర్ అద్భుతమైన పథకాలకు రూపకల్పన చేసి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే 204 గురుకుల పాఠశాలలను నెలకొల్పి మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ఫ్రీ మెథడిస్ట్ చర్చెస్ ఆఫ్ ఇండియా బిషప్ జాన్ గొల్లపల్లి 80వ పుట్టినరోజు సందర్భంగా మంత్రి కొప్పుల ఆయనకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెంగిచర్లలోని అగాపే సెంటర్ లో గురువారం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించే వారికి ఉచితంగా 20లక్షల చొప్పున అందజేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా షాధీ ముబాకర్ పథకం ద్వారా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. బరియల్ (గ్రౌండ్స్) సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గాను కేసీఆర్ 10వేర్వేరు చోట్ల 42ఎకరాలు కేటాయించడం జరిగిందని,వీటి అభివృద్ధికి మంత్రి కేటీఆర్ 10 కోట్లు మంజూరు చేశారని ఈశ్వర్ వివరించారు. ఈ సందర్భంగా జాన్ గొల్లపల్లి చేత కేక్ కట్ చేయించారు, మంత్రి కొప్పుల ఆయనకు పుచ్చగుచ్ఛమిచ్చి,శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిషప్ మోజెస్, క్రిస్టియన్ ప్రముఖులు రాయిడిన్ రోచ్, జోనాథన్ ఎడ్వర్డ్,విల్సన్, పురుషోత్తం,ఆరేపల్లి రాజేందర్,జీవన్ కుమార్,కె. ఎస్. సిన్హా తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై తెలంగాణకు లేఖ రాస్తా

న్యూఢిల్లీ,జూన్16: కాళేశ్వరం బ్యాక్ వాటర్ పై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి కైలాష్ చౌదరి తెలిపారు. గురువారం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కైలాస్ చౌదరిని చెన్నూరు నియోజక వర్గం రైతుల బృందం సభ్యులు కలిశారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో నీట మునుగుతోన్న పంట పొలాలపై రైతుల గోసను కైలాష్ చౌదరికి వివేక్ వెంకటస్వామి వివరించారు . చెన్నూరు, మంథని నియోజక వర్గంలో 40 వేల ఎకరాలు ముంపుకు గురవుతోన్నాయని మంత్రి దృష్టి కి తీసుకెళ్లామని తెలిపారు వివేక్ వెంకటస్వామి. రైతుల సమస్యలను సావధానంగా విన్న మంత్రి కైలాష్ చౌదరి..రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారని చెప్పారు.



## బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**జగిత్యాల జూన్ 16 (ప్రజామంటలు):** భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు త్రిబుల్ ఐటీ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొండ్రా రవితేజ అధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లిబీజేవైఎం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చింత అనిల్ మాట్లాడుతూ.... గత కొన్ని రోజులుగా బాసర ఐ ఐటీ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బాసర ఐఐఐటి కళాశాల విద్యార్థులు నిరసనలు వ్యక్తం చేస్తున్న స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అన్నారు. కళాశాలలో వైస్ ఛాన్సలర్ ఎప్పుడు ఉంటూ కళాశాలలో ఖాలీగా ఉన్న కళాశాల డైరెక్టర్, ఫైనాన్స్ ఆఫీసర్ తదితర పోస్టులను నియమించాలని, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ సంబంధిత విద్యను అమలు చేయాలని, హాస్టల్ భవనాలను పునర్నిర్మించాలని, విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చెసారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి మర్రిపెల్లీ గంగాధర్, ఉపాధ్యక్షులు మెరుగు ఉమేష్, నగర ఉపాధ్యక్షులు కూసరి మహేష్, కార్యకర్తలు రమేష్, కార్తిక్, జగ్గం శివ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెప్రగతిలో సర్పంచ్ శ్రమదానం

**రుద్రంగి జూన్ 16 (ప్రజామంటలు):** తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే ఆరోగ్యంగా జీవించవచ్చని సర్పంచ్ అల్లూరి మానస అన్నారు. గురువారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మానస, ఉప సర్పంచ్ చందా రాజేశం, మహిళలు కలిసి ప్రభుత్వ పాఠశాలలో, ప్రధాన కూడలిలో పరిశుభ్రం చేశారు. సందర్భంగా సర్పంచ్



మాట్లాడుతూ.... వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పరిసరాల శుభ్రతపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద రాజేశం, కార్యదర్శి బాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం పరిశీలించిన సర్పంచ్ అల్లూరి మానస

**రుద్రంగి, జూన్ 16 (ప్రజామంటలు):** రుద్రంగి మండలం మానాల ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజన నాణ్యత ను గురువారం సర్పంచ్ అల్లూరి మానస, ఉప సర్పంచ్ చందా రాజేశం పరిశీలించారు. పాఠశాలలో



మధ్యాహ్న భోజనం నాణ్యతను విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నది లేనిది వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలని వంట చేసేటప్పుడు శుభ్రత జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## గీతా కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేత

**రఘునాథపల్లి జూన్ 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన వంగ శ్రీధర్ గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడ్డారు. కాగా విషయం తెలుసుకుని ఆయన హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రూ. 15,000 తాడి కార్పొరేషన్ ద్వారా చైర్మన్ బుర్రా వెంకటేశం (ఐ.ఏ.ఎస్) మంజూరు చేశారు. గురువారం బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, గౌడ మహిళా



సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు, పొదుపు పరపతి సంఘం వ్యవస్థాపకురాలు వంగా రేణుకా గౌడ్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఆర్థిక సహాయాన్ని అందించిన బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు తాడి కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, తాడి కార్పొరేషన్ యం.డి. ఉదయ్ ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ పముకుంట్ల రవీందర్ గౌడ్ లకు బాధితుడు వంగ శ్రీధర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగ దావులయ్య గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, వంగ వెంకటేష్ గౌడ్, వంగ సిద్దేశ్వర్ గౌడ్, వంగ సంపత్ గౌడ్,వంగ లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డులను సందర్శించిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్

**జగిత్యాల జూన్ 16 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణములో 4వ విడత పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా



34,33 వార్డులలో పర్యటిస్తూ, వార్డు ప్రజలకు పారిశుధ్యం పట్ల అవగాహన కల్పిస్తూ, పట్టణ అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ, పట్టణ ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మార్పు ప్రతి ఒకరి నుండి మొదలు కావాలని, నా నుండే మార్పు మొదలు పెడుతున్నాను అని సందర్భంగా ప్లాస్టిక్ నివారణ లో భాగంగా డ్రైవర్, గన్ మెన్ లకు, అసిస్టెంట్ లకు టిఫిన్, భోజనం నిమిత్తం స్టీల్ బాక్స్ లు ప్రజల సమక్షంలో అందజేశారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నివారణ కోసం పని చేయాలని, మన భూమాత ను కాపాడుకోవల్సిన భాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఈసందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ లు బండారి రజనీ నరేందర్,పిట్ట ధర్మరాజు, పద్మావతి పవన్, డిఈ రాజేశ్వర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు ఓల్లెం మల్లేశం, ధూమాల రాజ్ కుమార్, యూత్ అధ్యక్షుడు కత్రోజ్ గిరి, కౌన్సిలర్ లు కూతురు రాజేష్,కోరే గంగ మల్లు, చుక్క నవీన్, కుసారి అనిల్, బొడ్ల జగదీష్, పంబాల రామ్ కుమార్, మహిళ విభాగం అధ్యక్షులు కచ్చు లత, విద్యార్థి విభాగం అధ్యక్షులు యంఎ ఆరిఫ్, యూత్ ప్రధాన కార్యదర్శి శరత్ రావు, నాయకులు సమిండ్ల డిష్ జగన్, పుల్ల గత్రాజ్, రవి శంకర్, పుల్ల మల్లయ్య, బోలుసాని శ్రీనివాస్, గణేష్, పిట్ట రాజం, బండారి రాజ్ కుమార్, సంకే మహేష్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి: టి.పి.టి.యఫ్.

**జనగామ జూన్ 16 (ప్రజామంటలు):** బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించా



లని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు యెనగందుల వజ్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ లో గ్రామీణ విద్యార్థులకు పదవ తరగతి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి సాంకేతిక విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ బాసర ట్రిపుల్ ఐటీ. అని పేర్కొన్నారు. ఇందులో చదువుతున్న విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా కనీస సౌకర్యాలు, సదుపాయాలు, బోధన సిబ్బంది, టీచింగ్ మెటీరియల్ ను ప్రభుత్వం సమకూర్చకపోవడం దారుణమని అన్నారు. అధ్యాపకులను రెగ్యులర్ నియామక చేయకపోవడం వల్ల, విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, గత మూడు రోజులుగా విద్యార్థులు తల్లిదండ్రులు వర్షాలను, ఉరుములు, మెరుపులను సైతం లెక్క చేయకుండా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం వారి సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించక పోగా, అవగాహన లేకుండా అధికారులు, మంత్రి మాట్లాడడం సహేతుకం కాదు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిధులు సమాకుర్చకుండా, పాతర పెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ వైఖరి ప్రైవేట్, కార్పొరేట్ విశ్వ విద్యాలయాలను ప్రమోట్ చేయడానికే అన్నట్టుగా ఉందనిపిస్తుందని పేర్కొన్నారు. ఎన్నో ఆశలు ఆశయాలతో తల్లిదండ్రులు తమ పిల్లలను బాసర ఐఐఐట్ని లో చదివించాలనే బలమైన కోర్కె ఉంటుందని, కానీ అక్కడ వారికి సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారులకు తెలిపినా పరిష్కరించకపోవడం శోచనీయం. తెలంగాణ ప్రభుత్వం విద్య పట్ల తనకున్న బాధ్యతను రుజువు చేసుకోవలసిన అవసరం ఉందని అన్నారు.

ట్రిపుల్ ఐటీ కి ప్రతి ఏటా ఎలాంటి ఆటంకాలు లేకుండా నిధులు మంజూరు చేయాలి. దాదాపు 10 ఏళ్లకు పైగా పని చేస్తున్న కాంటాక్ట్ లెక్చరర్స్ సేవలను క్రమబద్ధీకరించాలి. అన్ని రకాల బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలి, విద్యార్థులందరికీ లాప్ టాప్ లు అందజేయాలి. మెరుగైన మంచి నీటిని సరఫరా చేయాలి. పరిశుభ్రమైన భోజనశాలను నిర్వహిస్తూ, నాణ్యమైన భోజనాన్ని అందించాలి, విద్యార్థుల నివాసానికి కావాల్సిన కనీస వసతులైన బెడ్ ల ను సమకూర్చాలి. మహిళా విద్యార్థులకు కేర్ టేకర్లను నియమించాలి. క్యాంపస్ లో అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పించాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

## క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాల్సిందే

### సర్పంచ్‌ని ఆదేశించిన కలెక్టర్

**జనగామ జూన్ 16 (ప్రజామంటలు):** క్రీడా ప్రాంగణాల ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆదేశించారు. గురువారం ఐదో విడత పల్లె ప్రగతి ని పురస్కరించుకొని కలెక్టర్ చిల్పూర్ మండలం లోని చిన్న పెండ్యాల గ్రామాన్ని ఆకస్మికంగా



సందర్శించారు. క్రీడా ప్రాంగణాలకు స్థలాలు లేకపోతే దాతల సహకారం కోరాలని విరాళాలు సేకరించాలని ఆయా నిధులతో క్రీడా ప్రాంగణం ఏర్పాటు కొరకు స్థలం కొనుగోలు చేయాలన్నారు. ఈ నెల 19వ తేదీ వరకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు కావాలన్నారు. ముందుగా మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులను మండల ప్రజా పరిషత్ పాఠశాలను సందర్శించి పరిశీలించారు. పాఠశాల హెచ్.ఎం. సెలవుపై వెళ్లడం సిబ్బంది కూడా సెలవులు వినియోగించుకోవడం వంటివి పరిశీలించి ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేనిదే సెలవులు పెట్టరాదని ఉపాధ్యాయులకు సూచించారు. కరెంటు పనులు ప్రణాళికాబద్ధంగా లేకపోవడంతో పిఆర్ ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకొని సరి చేయించాలన్నారు. నీటి నిల్వ కొరకు నిర్మించిన సంపూ, వంటగది నిర్మాణ పనులు, త్రాగునీరు వసతులు పర్యవేక్షించారు. పాఠశాల ఆవరణలో చెట్ల కొమ్మలు పడవేసి ఉండటంతో పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. హరితహారం పై ముందస్తు ప్రణాళికను అడిగి తెలుసుకుంటూ మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా 34 లక్షల మొక్కలకు ఎక్కడ ఎక్కడ ఏ మొక్కలు నాటాలన్నది చేపట్టవలసిన ప్రణాళిక ముందుగా తెలియజేయాలని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ని ప్రశ్నించగా సమాధానం రాకపోవడంతో మండల ప్రత్యేకాధికారిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇంటింటికి తడి చెత్త పొడి చెత్త సేకరణ క్రమబద్ధంగా జరుగుతుందా లేదా అడిగి తెలుసుకున్నారు ప్రత్యక్షంగా పరిశీలిస్తామని అదే గ్రామంలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్‌ను సందర్శించారు. చెత్త సెగ్రిగేషన్ జరగక పోవడంతో మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుండి ఇలా జరిగితే అందరి మీద చర్యలు తీసు కుంటామన్నారు విద్యుత్ త్రాగునీటి కనెక్షన్‌లు లేకపోవడం వెంటనే చర్య తీసుకోవాలని సౌకర్యాలు కల్పించాలని సర్పంచ్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి రామాచారి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పంచాయతీ రాజ్ ఏఈ ఈ సందీప్ ఎలక్ట్రిసిటీ ఏఈ రమేష్. ఎంపివో మధుసూదన్, గ్రామ సర్పంచ్ లింగారెడ్డి, పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, అటవీశాఖ బీట్ ఆఫీసర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేవసేనను కలిసిన ఎన్ఎస్‌యూఐ చిలువేరు అభిగౌడ్

**జనగామ జూన్ 16 (ప్రజామంటలు):** జనగామలో అత్యంత దారుణంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి పర్మిషన్స్ లేకుండా ప్రజలని మోసం చేస్తూ లక్షల్లో ఫీజులు తీసుకుంటు విద్యార్థుల జీవితలతో చెలగాటం ఆడుతున్న



కార్పొరేట్ విద్య సంస్థలపై కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేవసేన ను కలిసి ఎన్ ఎస్ యు ఐ జనగామ అధ్యక్షుడు జిల్లా చిలువేరు అభి గౌడ్ గురువారం హైద్రాబాద్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అభిగౌడ్ మాట్లాడుతూ.... నారాయణ, శ్రీ చైతన్య గా పేర్లు మార్చుకున్న ఏకశిల, వైష్ణవి పాఠశాలలు. ఈ పాఠశాలలు చేస్తున్న విధానాల వలన మిగిలిన పాఠశాలలు కూడా అదే విధానాన్ని అనుసరిస్తూ అధికంగా ఫీజులు తీసుకోవడం తో జనగామలోని కొన్ని వేల మంది విద్యార్థులు చదువుకు దూరమై కూలీలుగా పని చేసుకోవలసి వస్తుందని అన్నారు. ఆ పాఠశాలలకి ఎటువంటి పెర్మిషన్స్ లేవని, అన్ని రకాల ఆధారాలతో అధికారులకు అందించిన, అధికారులు నిర్ధారించిన కూడా డి.ఇ.ఒ, ఎం.ఇ.ఒ ఎలాంటి యాక్షన్ తీసుకోలేని దయనీయమైన పరిస్థితిలో ఉన్నారని అన్నారు. జనగామ పబ్లిక్ స్కూల్, ఫైన్ స్కూల్స్ కూడా ఇదే దారిలో నడుస్తున్నాయని జనగామలో జరుగుతున్న విద్యా దోపిడీని ఆపాలని కోరారు. జి.ఒ.ఎం.ఎస్. నం.1 ప్రకారం అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాలల పైన కఠినమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.





## పిల్లలకు, యువతకు క్రీడా ప్రాంగణాలు ఉత్సాహాన్నిస్తాయి

### - ఎంపీపీ జక్కుల అనితా యాదవ్, జడ్పీటీసి వంగ రవి

**భీమదేవరపల్లి జూన్ 16 (ప్రజామంటలు):** పిల్లలు, యువత శారీరక, మానసిక ఉల్లాసం కోసం ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించాలని సంకల్పించిందని ఎంపీపీ జక్కుల అనితా రమేష్, జడ్పీటిసి వంగ రవి అన్నారు. గురువారం ముస్తఫాపూర్ గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రీడా ప్రాంగణాలను వినియోగించుకునే బాధ్యత పౌరులదే అని అన్నారు. ఈ ప్రాంగణాల్లో వాకింగ్ ట్రాక్లు, ఓపెన్ జిమ్, ఇండోర్ స్టేడియంలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్, సర్పంచ్ రొంటాల ప్రభాకర్, వైస్ ఎంపీపీ మాడుగుల ఏడ్రా, ఎంపిఓ నాగరాజు, ఏపిఓ కుమారస్వామి, రజనాచారి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్

**జనగామ జూన్ 16 (ప్రజామంటలు):** సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం వెనుక ఉన్న ఈ.వీ.ఎం. గోదామును జిల్లా కలెక్టర్ సి.హెచ్.




శివలింగయ్య తనిఖీ చేశారు. మాసవారి తనిఖీలో భాగంగా తాళం వేసి ఉన్న స్ట్రాంగ్ రూమ్‌ను తలుపులు తెరిపించి పరిశీలించారు. భద్రతలో ఏమాత్రం అశ్రద్ధ తగదని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ.... సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారా? లేదా? అన్నది పర్యవేక్షించాలన్నారు. సెక్యూరిటీ గార్డ్ విధులను అడిగి తెలుసుకున్నారు. ముందస్తు అనుమతి లేనిదే ఎవరినీ అనుమతించరాదన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ మధు మోహన్, ఎన్నికల విభాగం తాసిల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కుందారంలో బడి బాట

**జనగామ జూన్ 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారంలో, హైస్కూల్, ప్రైమరీ స్కూల్, అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో మన ఊరు మనబడి ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ - మైస రాములు, ఎంపిటిసి మందపురం రజిత ఉపేందర్, హైస్కూల్ హెచ్ఎం విష్ణుమూర్తి,ప్రైమరీ స్కూల్ హెచ్ఎం. కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పొట్టబత్తిని భాస్కర్, అంగన్వాడీ టీచర్లు సరళాదేవి, ఉమారాణి, శాంతకుమారి, ఆశా కార్యకర్తలు నాగమణి, గీత, జయ, అనసూర్య, వార్డ్ సభ్యులు చిర్ర వీరస్వామి, యూత్ నాయకులు సందేన భాస్కర్, మహిళా సంఘాల కార్యకర్తలు, రాధ, భాగ్యలక్ష్మి, సిఎ నాగరాజు, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి సౌజన్య, కారోబార్ యాదగిరి, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ గేట్ వాల్ లీక్, వృధాగా పోతున్న నీరు

**హుస్నాబాద్ జూన్ 16 (ప్రజామంటలు):** మిషన్ భగీరథ నీరు నిరుపయోగంగా పోయిన సంఘటన స్థానికంగా చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం నాగారం రోడ్ కోళ్ల ఫారం క్రాసింగ్ వద్ద మిషన్



భగీరథ పైప్ లైన్ గేట్ వాల్ లీక్ అవ్వడం వల్ల నీరు నిరుపయోగంగా పోయాయి. అనవసరంగా రోడ్డుపై వృధాగా పోయే నీటిని చూసి వాహనచోదకులు ముక్కున వేలు వేసుకున్నారు. ఒకవైపు త్రాగడానికి నీళ్లు లేక అల్లాడుతుంటే ఈ విధంగా నీరు వృధాగా పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పై వెళ్లే వాహన సోదరులు గంటన్నర సేపు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అనంతరం మిషన్ భగీరథ సిబ్బంది వచ్చి గేట్ వాల్ రిపేర్ చేశారు. అప్పుడు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఎన్‌డిఏలో నెగ్గిన జగిత్యాల స్వరూప్



యూపీఎస్సీ ద్వారా నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీఏ) పరీక్షలో జగిత్యాలలో హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన బోయినపల్లి ప్రసాదావు – మనోజ దంపతుల కుమారుడు స్వరూప్ రావు సత్తా చాటాడు. ఎన్డీఏ – 2021లో 5లక్షల మందికిపైగా హాజరైన పరీక్షలో 8 వేల మందికి ఇంటర్వ్యూ నిర్వహించగా, స్వరూప్ రావు 213వ ర్యాంకు సాధించాడు.




జన్నారం నుండి ఆటోలో గుట్కా తరలిస్తున్నఆటోను, రాయికల్ మండలం రామోజీ పేట శివార్లలో, రాయికల్ పోలీసులు పట్టుకున్నారు. ఇందులో ఉన్న సుమారు లక్షా 25 వేల విలువ గల గుట్కాను, ఆటోను స్వాధీనం చేసుకొని, రాథోడ్ అజయ్ పై కేసు నమోదు చేశారు.

## రుద్రాంగిలో ట్రాక్టర్‌తో గుద్ది హత్య

**వేములవాడ జూన్ 16 (ప్రజా మంటలు):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రుద్రంగిలో పాతకక్షలతో వ్యక్తి ట్రాక్టర్‌తో గుద్ధి దారుణంగా హత్య చేసినట్లు కుటుంభసభ్యులు



ఆరోపిస్తున్నారు. త్రాకార తో డీకొనడంతో నేవురి నర్సయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మఅతి చెందడు. ట్రాక్టర్ తో గుద్ది నర్సయ్యను చంపిన వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో ఉన్నాడు తెలియడంతో, కుటుంబ సభ్యులు, బంధువులు పోలీస్ స్టేషన్ ముట్టడించడంతో రుద్రానగిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మఅతు కుటుంభయుకి న్యాయం చేయాలంటూ జనం పోలీస్ స్టేషన్ లో కి చొచ్చుకెళ్లిన జనం. ఒక్కసారిగా గుంపుగా జనం రావడం తో నిలవరించలేక పోయన పోలీస్‌లు, తరువాత తెరుకొని, పరిస్థితి అదుపులోకి తెచ్చారు.

## ఇస్లాం ప్రవక్తను అవమానించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**- ముస్లిం సెంట్రల్ కమిటీ నాయకుల నిరసన**

**జగిత్యాల జూన్ 16 (ప్రజా మంటలు):** ఇస్లాం ప్రవక్తను అవమానించిన బీజేపీ మాజీ నేతలు నోపుర్ శర్మ, నవీన్ కుమార్ జిందాల్‌లను అరెస్ట్ చేయాలు డిమాండ్ చేస్తూ జగిత్యాల్ పట్టణంలో జామా మస్జిద్ (కిల గడ్డ) వద్ద మిల్లత్–ఏ–ఇస్లామియా సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహిం




చారు. జామియా మసీదు జగిత్యాల ఎదుట జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో జగిత్యాల మిల్లత్ ఇస్లామియా సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు ముహమ్మద్ అబ్దుల్ బారీ, జగిత్యాల మజ్లిస్ అధ్యక్షుడు యూనుస్ నదీమ్ లతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గన్నారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మిల్లత్–ఎ–ఇస్లామియా జగిత్యాల సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ బారీ నేతఅత్వంలోప్రతిధి బఅందం జాయింట్ కలెక్టర్ లతను కలిసి లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందించారు. నిరసన కార్యక్రమంలో యూనుస్ నదీమ్, ముఫ్తీ సిద్ధిక్,కాంగ్రెస్ నుంచి సిరాజుద్దీన్ మన్సూర్, టీఆర్ ఎస్ నుంచి అమీనుల్ హసన్, ఖలీద్ ఖాన్, మజ్లిస్ ప్రతిధి షకీల్ పట్వారీ ఇస్లాంపుర మసీదు అధ్యక్షుడు జుల్ఫికర్ తదితరులు పాల్గన్నారు

## కుట్టు మిషన్ల పంపిణీ

**జగిత్యాల జూన్ 16 (ప్రజా మంటలు):** ఇస్కా ఫౌండేషన్, జగిత్యాల – చేతన గ్లోబల్ ఫౌండేషన్, వరంగల్ వారు సంయుక్తంగా జగిత్యాల ప్రాంతంలో 25 మంది పేద మహిళలకు ఉపాధికోసంగాను శిక్షణను అందిస్తూ, కుట్టుమిషన్ లను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బిఎస్. లత చేతులమీదుగా జిల్లా సంక్షేమశాఖ–సఖి– రోటరీ క్లబ్–ఆపి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. పట్టణ వైశ్య సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బిఎస్ లత మాట్లాడుతూ, ప్రభుత్వం పేద వర్గాలవారికి అందిస్తున్న సంక్షేమ పథకాలకు తోడుగా ఇస్కా ఫౌండేషన్ – చేతన గ్లోబల్ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం గొప్పదన్నారు. పేద మహిళల ఉపాధికోసం అందిస్తున్న కుట్టుమిషన్లు సద్వియోగం చేసుకోవాల న్నారు. అలాగే శిక్షణ నందించడంలో సహకరిస్తున్న జిల్లా సంక్షేమశాఖ అధికారి డా.నరేష్ ను సఖి నిర్వాహకురాలు శ్రీమతి మనీలతో పాటుగా ఇస్కా ఫౌండేషన్



నిర్వాహకులు మంచాల కఅష్ణ–శ్రీమతి జయ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ గవర్నర్ ఏలేకటేడ్ సిరిసిల్ల శ్రీవాస్, ఎజిపి రాచకొండ నరేందర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా.బోనగిరి నరేష్, సఖి నిర్వాహకురాలు శ్రీమతి మనీల, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా కార్యదర్శి మంచాల కఅష్ణ, కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీవాస్, రోటరీ–ఆపి సంస్థల ప్రతిధులు ఎంవి నరసింహారెడ్డి,ఆంటోో ముత్తు, పుల్లూరి సాగర్, చేతన ఫౌండేషన్ ప్రతిధులు బి.వేంకటేశ్వర రావు, రొటేరియన్ వైద్యనాథ్, కౌన్సలర్ కప్పల శ్రీకాంత్ తదితరులు పాల్గన్నారు.

## టి.ఎన్. నరహరి ఫౌండేషన్ దేశవ్యాప్తంగా విస్తరిస్తాము

**సికింద్రాబాద్ జూన్ 16 (ప్రజామంటలు):** కరోనా వైరస్




మహమ్మారి దేశం, రాష్ట్రంలో విస్తరిస్తున్న తరుణంలో ప్రభుత్వం లాక్ డౌన్ ప్రకటించిన వేల క్రేంద్ర సెన్సార్ బోర్డు మాజీ సభ్యుడు టి.ఎన్. నరహరి తన పేరున టి.ఎన్.ఎన్. ఫౌండేషన్ స్థాపించి పేద ప్రజలకు, అసంఘటిత కార్మికులు తదితర వర్గాల ప్రజలను ఆదుకోవడం జరిగింది. కరోనా సమయంలోనే కాకుండా ఇతర సమయాల్లో కూడా టి.ఎన్. నరహరి తాను స్థాపించిన టి.ఎన్.ఎన్. ఫౌండేషన్ ద్వారా అనేక సేవలు అందించారు. ఈ నేపథ్యంలో కర్నాటక రాష్ట్రం చిమాగో జిల్లా కు చెందిన దయాసాగర్ ట్రస్టు వారు నరహరిని సన్మానించి, అభినందిం చారు.

దయాసాగర్ ట్రస్టు సభ్యులు కర్నాటకలో ఈ మేరకు సన్మానించడంతో చైర్మన్ నరహరి తన అభిమతం వ్యక్తం చేశారు. తాను స్థాపించిన టిఎన్ఎన్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా విస్తరిస్తామని, నిరుపేద ప్రజలకు తమ సంస్థ ద్వారా సేవలు అందించడం జరుగుతుందని ఆయన మీడియాతో అన్నారు. తర్వాత పూర్తి వివరాలు తెలియజేయడం జరిగుతుందని కూడా అన్నారు. టిఎన్ఎన్ కు జరిగిన సన్మాన కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు ఎన్.రోషయ్య, దయానందం, ప్రేమ్ కుమార్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు. టిఎన్ నరహరి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని అన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**బోయినపల్లి వినోద్ కుమార్, వొడితల సతీష్ కుమార్**

**హుస్నాబాద్ జూన్ 16 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ కోహెడ మండలం శ్రీరాములపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ రైతు వేదిక ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు



సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. రైతును రాజును చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అని తెలిపారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకే ప్రభుత్వం రైతు వేదికలను ఏర్పాటు చేసి మరింత చేయూతనిస్తోంది. రైతులకు పుష్కలంగా నీళ్లు, రైతుబంధు సాయం, గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడు తుంది. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ముందుచూపుతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు సంస్కరణలు వ్యవసాయానికి ఊతమి చ్చాయి. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గ రైతులకు 1 లక్ష 6 వేయిల ఎకరాలకు పవిత్రమైన గోదావరి నీళ్లను తీసుకురావాలన్న కల త్వరలో నెరవేరుతుంది. భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.కానీ ప్రతిపక్ష పార్టీలు పబ్బం గడపడం కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మంచిదికాదు స్పష్టం చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 97.82 శాతం భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించడం జరిగింది కేవలం 2.18 శాతం మాత్రమే ఉందని తెలియజేశారు. అయితే కాంగ్రెస్,బిజెపి మరియు ఇతర పార్టీల నాయకులు నీళ్లు వస్తే మాకు పుట్టగతులు ఉండవనే ఉద్దేశంతో రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఈ ప్రాజెక్టు పనులను అడ్డుకుంటున్నరు అని తెలియజేశారు.గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా కోహెడ మండల పరిధిలో 14 గ్రామాలు సముద్రాల నుండి నారాయణపుర్ వరకు గౌరవెల్లి నీళ్లు అందించడం జరుగుతుందని తెలిపారు.

రైతులంతా ఒకచోట చేరి వ్యవసాయంపై చర్చించు కునేందుకే ఈ రైతు వేదిక రైతులు సమావేశాలు నిర్వహించుకొనేం దుకు, ఇతర అవసరాలకు అనుగుణంగా 2,046 చదరపు అడుగుల్లో రైతు వేదిక. రైతు వేదికలను కేవలం సమావేశాలకే పరిమితం చేయకుండా అన్నదాతలకు అన్నివిధాలుగా ఉపయోగ పడేలా అవసరమైతే గోదాంలుగా కూడా ఉపయోగించుకొనే వెసులుబాటు ఎరువులు, విత్తనాలు, పరికరాలు వచ్చినప్పుడు వాటిని తాత్కాలికంగా భద్రపరిచేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ మీద ఆచరణ లేనప్పుడు బీజేపీ మేనిఫెస్టోలో ఎందుకు చేర్చుకున్నారు

**జనగామ జూన్ 16 (ప్రజామంటలు):** ఎస్సీ వర్గీకరణ చేస్తారా? చేయరా? బిజెపి తేల్చాలని వర్గీకరణ మీద ఆచరణ లేనప్పుడు బీజేపీ మేనిఫెస్టో లో ఎందుకు చేర్చుకున్నారు? మాదిగలను నమ్మించి నమ్మక ద్రోహమెందుకు తలపెట్టారో సమాధానం చెప్పాలని ఎం.ఎస్.ఏఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ



అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తలపెట్టిన మాదిగల సంగ్రామ యాత్ర గురువారం తొమ్మిదో రోజుకు చేరుకుంది. కొడవటూరు, కేసిరెడ్డిపల్లి, కన్న బోయిన గూడెం, గుండా వెల్దండ గ్రామానికి చేరుకుంటుంది. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎనిమిదేళ్లు ఎదురు చూసాం. ఇంకెంత కాలం ఎదురు చూస్తాం. బిజెపి నమ్మక ద్రోహంపై తిరగబడాలని సడక్ బంద్ తో మాదిగల సత్తా ఏందో మరొకసారి ఈప్రభుత్వాలకు రుచి చూపించాలని అన్నారు. మాదిగల ఆకాంక్షను నెరవేర్చ కుండా మోసం చేసిన రాజకీయ పక్షాలన్ని అధికారానికి దూరమైన కాలక్రమేణా కాలగర్భంలో కలిసిపోయాయని, మాదిగలకు ద్రోహం చేయాలని చూస్తే బీజేపీకి పుట్టగతులుండవని గుర్తు చేశారు. నాడు వర్గీకరణకు మేము అనుకూలమని, పార్లమెంట్‌లో బిల్లు పెడితే నెగ్గిస్తామని గొప్పలు చెప్పిన బిజెపికి జాతీయ స్థాయిలో వేసిన ఉషా మెహ్రా కమిషన్ రిపోర్ట్ కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్నాకూడా సమస్య పరిష్కరించకుండా కాలయాపన చేయడం నమ్మక ద్రోహం అని మండిపడ్డారు. ఓబిసి ఉప వర్గీకరణ మీద ఉన్న శ్రద్ధ ఎస్సీ వర్గీకరణ మీద లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలను ఒప్పించే సత్తాలేని నేతలు, 30 ఏళ్లుగా మద్దతుగా ఉన్న న్యాయమైన సమస్యను పరిష్కరించలేనివాళ్ళు అధికారంలోకి వస్తామనడం అవివేకమని మండిపడ్డారు. బిజెపి రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు, ఎంపీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు బాధ్యత వహించి వర్గీకరణపై ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకున్న తర్వాతే ప్రధానిని హైదరాబాద్‌కు తీసుకురావాలని అన్నారు. వర్గీకరణ సాధనకు జరగబోయే సంగ్రామంలో మాదిగలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని, జులై 2న చేపట్టే సడక్ బంద్ జాతీయ రహదారులను పెద్దఎత్తున దిగ్బంధించాలని పిలుపునిచ్చారు. ఈ యాత్రకు ఎం.ఎస్.పి. మండల ఇంచార్జి పాకాల కుమారస్వామి మాదిగ స్వాగతం పలకగా, ఇట్టి కార్యక్రమంలో పాదయాత్ర బృందం ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కో కన్వీనర్ ఇనుముల మాదిగ, పొట్టి రమేష్ మాదిగ, మూటకోరు వెంకటేష్ మాదిగ, పాలామకుల శ్రావణ్ కుమార్ మాదిగ, ఇనుముల ప్రభాస్ మాదిగ, రాజేష్ మాదిగ, పాకాల బాబు, శేఖర్ మాదిగ, తుడుం రాజు మాదిగ, శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడటంలో అధికారులు విఫలం

**జనగామ జూన్ 16 (ప్రజామంటలు):** ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ ఆఫీస్ ముందు జరగిన ధర్నా చేశారు.



ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్ మాట్లాడుతూ.... జనగామ జిల్లా కేంద్రం చుట్టుపక్కల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, మిగులు భూములు ఆక్రమణకు గురైనాయని, ప్రజల సహకారంతో వామపక్షాలు చేసిన పోరాటం ఫలితంగా కొన్ని విలు వైన భూములను రక్షించుకున్నప్పటికీ ఇంకా అనేక చోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ పలుకుబడి కలిగిన ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఆక్రమించుకున్నారని అని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలి ఉన్న, గుర్తించిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమం అనంతరం కలెక్టరేట్ పరిపాలనాధికారి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయ కులు సింగారపు రమేష్, తూటి దేవదానం, పోత్కనూరి ఉపేందర్, గంగాపురం మహేందర్, జోగు ప్రకాష్, బొడ్డు కరుణాకర్, కానకచారి, తదితరులు పాల్గొన్నారు.

## హరి అశోక్ కుమార్‌కు సీనియర్ సిటిజన్ రత్న అవార్డు

**జగిత్యాల జూన్ 16 (ప్రజామంటలు):** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్‌ను సీనియర్ సిటిజెన్స్ రత్న అవార్డును రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు పి. నర్సింహారావు చేతుల మీదుగా అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ లోని ఉప్పల్ మేకల భారతి గార్డెన్ ఫంక్షన్



హాలులో ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవ సదస్సు జరిగింది.ఆ సదస్సులో జగిత్యాల జిల్లాలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా వయోవృద్ధుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న, కరోనా కష్ట కాలంలో నిరుపేద వయోవృద్ధులకు నిత్యావసర సరుకులు ఉచిత పంపిణీ చేయడం, వారికి మనో నిబ్బరం కలిగించడం, ఆర్థిక సహాయం అందించడం వంటి కార్యక్రమాలు చేసిన హరి అశోక్ కుమార్ సేవలు వెలకట్ట లేనివని ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు పేర్కొంటూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు టి.వీరేశం, కృష్ణా రెడ్డి, మేకల వెంకట్ రెడ్డి, మధు సూదన్ రావు, అంజిరెడ్డి, యాది రెడ్డి,జిల్లా ప్రదాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథం, సహాయ అధ్యక్షుడు పి.సి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మున్సిపల్ యాకుబ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు అలిశెట్టి ఈశ్వరయ్య, 33 జిల్లాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## అందుబాటులో రాశి పత్తి విత్తనాలు

**భీమదేవరపల్లి జూన్ 16 (ప్రజామంటలు):** పత్తి పంట సాగుకు అనువైన రాశి 665 రకం అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ అధికారులు రవీందర్ సింగ్ తెలిపారు. గురువారం ఏడిఏ దామోదర్ రెడ్డితో ములుకనూర్ సహకార సంఘంను సందర్శించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ సాగుకు అనుకూలం తేలికపాటి నేలలతో పాటు మధ్యస్థ నేలల్లో రాశి 665 రకం పత్తి సాగు చేయవచ్చని తెలిపారు. ఎకరాన ఐదు ప్యాకెట్ల వరకు సరిపోతాయని తెలిపారు. వీటి కొనుగో లుకు ప్రభుత్వం రాయితీ కూడా అంద జేస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అఫ్జల్, రాశి సీడ్స్ సేల్స్ మేనేజర్ రమణా రెడ్డి, సంఘ సిబ్బంది అచ్యుత రెడ్డి, బరిగే రవీందర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మర్రి రాజశేఖర్ రెడ్డి అభిమానులు

**సికింద్రాబాద్ జూన్ 16 (ప్రజామంటలు):** శుక్రవారం మల్కాజిగిరి పార్ల మెంటు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్చార్జి, కార్మిక నాయకుడు, విద్యాసంస్థల



అధినేత మర్రి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు. అయితేనేం గురువారం హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రిలో మర్రి రాజశేఖర్ రెడ్డి అభిమానులు శ్రేయోభిలాషులు నిలోఫర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులు 750 మందికి అన్నదానం చేశారు. రాజశేఖర్ రెడ్డి శ్రేయోభిలాషులు తెరాస యువ నాయకులు మోనార్క్, వంగ వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా మర్రి రాజశేఖర్ రెడ్డి తో పాటు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, రాజు సింగ్, సంగీత్ శ్రీనివాస్, సుజిత్, బంటి శ్రీనివాస్, రఫిక్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొని సేవలందించారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న కొప్పుల స్నేహలత

**ధర్మపురి జూన్ 16 (ప్రజామంటలు):** ధర్మపురి మండలం పట్టణ కేంద్రంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి బోనాల పండుగకు సంక్షేమ శాఖ మంత్రి



కొప్పుల ఈశ్వర్ సతీమణీ ఎల్.యం. కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఛైర్ పర్సన్ కొప్పుల స్నేహలత, మంత్రి కుమార్తె నందిని హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. తల్లిని దర్శనం చేసుకొని తల్లి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులందరికీ మంచి పాడి పంటలు రావాలని వేడుకున్నారు. వీరి వెంట మున్సిపల్ ఛైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అయ్యేరి రాజేష్, తెరాస టౌన్ ప్రెసిడెంట్ ఆకుల రాజేష్, వార్డు కౌన్సిలర్లు, శ్యామ్ మరియు నాయకులు తదితరులు ఉన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్ట్‌ని వెంటనే ప్రారంభించాలని 2వ రోజు నిరసన

**చిగురుమామిడి జూన్ 16 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజక వర్గంలోని గౌరవెల్లి నీటి పారుదల ప్రాజెక్ట్ ని వెంటనే ప్రారంభించి మండలంలోని అన్ని గ్రామాలకు గోదావరి నీటిని అందేలా చూడాలని, లేని యెడల ప్రారంభం అయ్యే వరకు నిరసనలు చేపడతామని చిగురుమామిడి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల రైతు ఐక్య వేదిక అధ్యక్షులు పన్యాల భూపతి రెడ్డి గారి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన 2వ రోజు నిరసన దీక్షా కార్యక్రమానికి చిగురుమామిడి మండల



సర్పంచులు ఫోరమ్ అధ్యక్షులు జక్కుల రవి గారు,మండల టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సన్నీళ్ల వెంకటేశం సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ.... గతంలో హుస్నాబాద్ నియోజకవర్గం కరువు ప్రాంతం కావడంతో నీరు లేక పంటలు పండక రైతులు ఇబ్బంది పడ్డారని, గత ప్రభుత్వాలు గౌరవెల్లి ప్రాజెక్టుని అందరకీ సమకూరకుండా ఏర్పాటు చేస్తే ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ చొరవతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టును రీ–డిజైన్ చేసి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు గోదావరి నీటిని చేరవేసే విధంగా ఉండాలని కోరుకొని నిర్మాణం పూర్తి చేసుకున్న అనంతరం దాని ట్రయిల్ రన్ కాకుండా ఆపుతున్న ప్రతిపక్ష నాయకులు వారి కపట బుద్ధి మానుకోవాలని, వెంటనే గౌరవెల్లి ప్రాజెక్ట్ ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కల్వల రాజేశ్వర్ రెడ్డి, గాగిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జున రెడ్డి, గాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కల్వల సంపత్ రెడ్డి,నాయకులు నాగేల్లి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## బాలికల ఉన్నత పాఠశాలకు సిమెంట్ బెంచీల బహూకరణ

**ధర్మపురి జూన్ 16 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 6 సిమెంట్ బెంచీలను ట్రస్ట్ చైర్పర్సన్ కొప్పుల స్నేహలత ఈశ్వర్ స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుకు రాజన్న కృత్ఙతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, వైస్ చైర్మన్ అక్కనపెల్లి సునీల్, స్థానిక కౌన్సిలర్ అనంతుల విజయలక్ష్మి, స్థానిక నాయకులు సంగి రాజశేఖర్, అనంతుల లక్ష్మణ్, పురాణపు సాంబమూర్తి మరియు పాఠశాల ఉపాధ్యాయులు బక్కశెట్టి మల్లేశం, గొల్లపెల్లి గణేష్ లు పాల్గొన్నారు.

## ట్రయల్ రన్ నిర్వహించాలి

**అక్కన్నపేట జూన్ 16 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కేంద్రంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ కు నీటి సరఫరా ట్రయల్




రన్ నిర్వహించి రైతులకు సాగునీరు అందించాలని ఆయకట్టు ద్వారా మా భూముల్లో పంటలు వెసుకును బ్రతుకుతామని రైతులు కోరారు. దయచేసి కొందరు ప్రాజెక్ట్ కు అడ్డుపడితే మా బ్రతుకు కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ కోసం అందరు సహకరించాలని అక్కన్నపేట మండలం గొల్లకుంట గ్రామ రైతులు దీక్ష నిర్వహించారు.

## గానుగుపహాడ్‌లో బడి బాటలో భాగంగా ర్యాలీ

జనగామ, జూన్ 16 (ప్రజామంటలు): జనగామ మండలంలోని గానుగు పహాడ్ గ్రామంలో బడి బాటలో భాగంగా గురువారం అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఉమారాణి, అంగన్వాడి టీచర్ దడీగ పద్మ, ఏఎన్ఎం నవనీత లు పాల్గొని మాట్లాడుతూ.... అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ బడులలో కూడా ఇంగ్లీష్



మీడియం విద్యను అందిస్తున్నారని ప్రైవేట్ బడిలో చదువుతున్న విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ విద్యాలయంలో విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ విద్యాలయం లో చేర్పించి నాణ్యమైన విద్య పొందేటట్టు చూడాలన్నారు. అంగన్వాడి నుంచి మొదలు కుంటే ఉన్నత విద్య వరకు ప్రభుత్వ విద్యాలయంలో అన్ని రకాల సదుపాయాలు ఉచితంగా బట్టలు ఆహార పదార్థాలు విద్యార్థులకు బుక్కులు అందిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ బళ్లోకి అలవాటు చేసి ఉన్నంత విద్యను చదివే తట్టు చూడాలన్నారు. ప్రైవేటు బళ్ళు వద్దు- ప్రభుత్వ బళ్ళు ముద్దు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పిస్తూ మధ్యాహ్నం భోజనం గురించి కూడా వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు గుర్రం ఇంద్ర,గుర్రం సునీత, అంగన్వాడి కమిటీ సభ్యులు రెడ్డబోయిన భవాని, ఆయా ఏదునూరి లక్ష్మి, గర్భిణీ బాలింతలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐసిసి, టిపిసిసి మేరకు సంస్థాగత ఎన్నికలు

**రఘునాథపల్లి జూన్ 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. సంస్థాగత ఎన్నికల బి.ఆర్.ఓ. నూతి రమేష్ రాజు మాట్లాడుతూ.... ఏఐసిసి, టిపిసిసి మేరకు సంస్థాగత ఎన్నికల్లో పూర్తిచేస్తామని, వారి ఆదేశానుసారం పాటిస్తూ ఎక్కడ



ఎలాంటి పొరపాట్లు లేకుండా లోటుపాట్లు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షుడు మాసంపల్లి లింగాజి, పీసీసీ సభ్యులు గంగారావు, అమృతారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, ఎంపిటిసిలు అల్లిబిల్లి కృష్ణ, తోడి సుదర్శన్, గూగుల్ కొమురెల్లి, సర్పంచ్ జిట్టబోయిన రాజు, తోటకూరి రమేష్, పగిడిపల్లి కృష్ణ, గూగుల్ కొమురెల్లి, కావటి భాస్కర్ యాదవ్, ఎం ఎస్ ఐ డెలికేట్ బోనాసి క్రాంతి కుమార్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు కడారి చిన్న నాగేష్, హరియా నాయక్, కొన్న మల్లేశం, వెంకట్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి భూ నిర్వాసితులపై ప్రభుత్వ మొండివైఖరి నశించాలి

### సీపీఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

**చిగురుమామిడి జూన్ 16 (ప్రజామంటలు):** గౌరవెల్లి రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం వెంటనే చెల్లించాలని నష్ట పరిహారం అడిగిన రైతులపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద సీపీఐ,పార్టీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అందె స్వామి పాల్గొని మాట్లాడుతూ.... కేసీఆర్ ప్రభుత్వం భూ నిర్వాసితుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తూ వారికి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా టిఆర్ఎస్ గుండాలతో రైతులపైకి ఉసిగొలిపి గొడవలు సృష్టించి పోలీసులతో లాఠీచార్జి చేయించడం దుర్మార్గమైన చర్య అని, ఒక పక్క రైతులు తమ తాతల తండ్రుల కాలం నుండి సంపాదించుకున్న భూములను, నిర్మించుకున్న ఇళ్లను సర్వం కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న వారిపై అర్ధరాత్రి పోలీసులను, పోలీసు ప్రత్యేక బలగాలను పంపి బలవంతంగా ఇళ్లను ఖాళీ చేయించడం సరైంది కాదన్నారు. అక్కడి రైతులు గాని రైతులకు మద్దతు తెలుపుతున్న వామపక్ష, ప్రతిపక్ష పార్టీలు గానీ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని ప్రభుత్వం వారికి చెల్లించాల్సిన 2013 చట్టం ప్రకారం ప్యాకేజీ పూర్తిస్థాయిలో ఇవ్వకుండా రైతులపై దౌర్జన్యం చేయడం, గాయాలు అయ్యే



విధంగా లాఠీచార్జి నిర్వహించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని వెంటనే నిర్వాసిత రైతు కుటుంబాలకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు అందే స్వామి, గూడెం లక్ష్మి, సింగిల్ విండో డైరెక్టర్ ముద్ర కోల రాజయ్య, అందే చిన్నస్వామి, తెరాల సత్యనారాయణ, కయ్యం వీరయ్య, రాకం అంజవ్వ తిరుపతి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్. కృష్ణయ్య రాజ్యసభ ఏం.పిగా ప్రమాణ స్వీకారం

### ఏ.పీ. సీఎం జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు

**కోహెడ జూన్ 16 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా (కోహెడ మండలం/వెంకటేశ్వరపల్లి) బీసీల ఆశాజ్యోతి బడుగు బలహీన



వర్గాల అభివృద్ధి ధ్యేయంగా బీసీల అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేసి 47 సంవత్సరాలుగా పోరాడుతున్న మన ఆశాదీపం ఉద్యమ కెరటం బీసీల జాతీరత్నం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య రాజ్యసభ ఎం.పీ. గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పుష్ప గుచ్ఛ%శీ% ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ ఏం.పీ గా అవకాశం ఇచ్చిన సందర్భంగా వై.ఎస్.ఆర్. సి.పి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

అదేవిధంగా రానున్న రోజుల్లో మాకు అత్యంత ఆత్మీయ అన్నయ్య ఆర్. కృష్ణయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. వారి నాయకత్వంలో బిసి హక్కుల కోసం రానున్న రోజుల్లో మరింత బీసీల కోసం పోరాటం చేస్తామని రాజు తెలిపారు. బిసి ఉద్యమం ఇంకా దేశవ్యాప్తంగా చేస్తామని ఆయన పేర్కొన్నారు. మన బీసీ హక్కులకోసం పార్లమెంట్ స్థాయిలో పోరాటం చేసే పటిమ ఉన్న నాయకుడు ఆర్ కృష్ణన్న అని ఆయన అభివర్ణించారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు మోతే మాధవి ,బాలల హక్కుల సంఘం ప్రతినిధులు పిడిశెట్టి వెంకట సాయి అక్షర దేవి, అద్వైత, ఆదిత్య, స్వాతి, సోనియా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరించే వారు శిక్షార్హులు : కలెక్టర్ రవి

**జగిత్యాల జూన్ 16 (ప్రజామంటలు):** తల్లిదండ్రుల పోషణను విస్మరించే చట్ట పరంగా శిక్షార్హులని జిల్లా కలెక్టర్ రవి గుగులోతు అన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో ప్రపంచ వయోవృద్ధుల వేధింపులపై అవగాహన దినోత్సవం సందర్భంగా వయో వృద్ధుల సంక్షేమ శాఖ రూపొందించిన



పోస్టర్లను, తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టము పుస్తకాలను కలెక్టర్ రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... వయోవృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఉందని, సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ జి. రాజేశం గౌడ్ మాట్లాడుతూ.... జిల్లాలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు చేస్తున్న సేవలను అభినందించారు. జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... జిల్లా కలెక్టర్ రవి ఆధ్వర్యంలో ట్రిబ్యునల్ అధికారులయిన ఆర్డీవో లు మాధురి, వినోద్ కుమార్‌లు వృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తూ రాష్ట్రములో నెంబర్ వన్‌గా నిలిచారని, మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో జిల్లా కేంద్రంలో కోటి రూపాయల నిధులతో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమాన్ని నిర్మిస్తున్నందుకు తమ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరేష్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథం, సహాయ అధ్యక్షుడు పి సి. హన్మంత్ రెడ్డి, నాయకులు అలిశెట్టి ఈశ్వరయ్య, పబ్బ శివా నందం, కస్తూరి శ్రీ మంజరి, టివి. సూర్యం, సింగం గంగాధర్, నారాయణ, శ్యాం సుందర్, రమణ, భీమయ్య, జిల్లా, డివిజన్, మండలాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే టిఆర్ఎస్ సర్కారు లక్ష్యం

### జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

**సారంగాపూర్ జూన్ 16 (ప్రజామంటలు):** మారుమూల గ్రామాల అభివృద్దే టిఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల జిల్లా జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. గురువారం జిల్లా లోని సారంగాపూర్ మండల కేంద్రంలో 5వ విడత పల్లెప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జడ్పీ



చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా జడ్పీ చైర్పదర్సన్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక ప్రతి గ్రామానికి రోడ్లు, ప్రతి మండల కేంద్రానికి డబుల్ బెడ్రూం ఇండ్లను మంజూరు ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పల్లెప్రగతి కార్యక్రమంతో గ్రామాలు ప్రగతి దశలో పాయనిస్తున్నాయని, పల్లె ప్రగతితో గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తూ విద్యాప్రమాణాలను పెంపొందించే సంకల్పంతో మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లభాషను ప్రవేశపెట్టి నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో మన ఊరు-మన బడి కార్యక్రమం చేపట్టామని తెలిపారు. సీఎం కేసీఆర్ క్రీడా రంగానికి పెద్దపీట వేశారని, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించే క్రమంలోనే గ్రామాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్రీడా మైదానాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని వసతులు, సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్న క్రీడా ప్రాంగణాలు అందరికీ ఆహ్లాదాన్ని పంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి,ఎంపీపీ కోల జమున శ్రీనివాస్, సర్పంచ్లు రాజేందర్ రెడ్డి, రామ రావు, ఎంపీ టీసీ సుధాకర్ రావు, ఎంపిడిఓ, ఎమ్మార్వో మరియు ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## వీవర్స్ కాలనీ పాఠశాల అభివృద్ధికి ముందుకొచ్చిన దాతలు

**జనగామ జూన్ 16 (ప్రజామంటలు):** జనగామ వీవర్స్ కాలనీలోగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం దాతలు ముందుకొచ్చారు. ఎనగందుల కృష్ణ అనూష, ఏల హరనాథ్, అంకం తిరుమలేష్, కాముని వేణుగోపాల్, బింగి నరసింహులు పాఠశాలను సందర్శించి అభివృద్ధి కమిటీలో భాగంగా కనీస వసతులు, సౌకర్యాలు, విద్యార్థులను ప్రోత్సాహం ఇవ్వడానికి పలు కార్యక్రమాలు నిర్వహించ డానికి ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు దంపతులు, పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తూ, తమ పూర్తి సహకారాన్ని పాఠశాల అభివృద్ధికి, పిల్లల నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందించేలా కృషి చేస్తానని హామి ఇచ్చారు.

ఎనగందుల క్రిష్ణ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాల చివరి సంవత్సర విద్యార్థులకు (ప్రస్తుతం 5వ తరగతి) ఒకటి, రెండు ర్యాంకు వచ్చిన విద్యార్థులకు రూ. 3116, 2116 రూపాయల ప్రోత్సాహకాన్ని అందిస్తానని ప్రకటించారు.





## వరుస చైన్స్ స్నాచింగ్స్ నిందితుడి అరెస్టు

### అభినంధించిన ఎస్.పి. సింధూశర్మ

**ధర్మపురి జూన్ 16 (ప్రజామంటలు):** వెల్గటూర్‌లో మరియు గొల్లపల్లి మండలం బొంకూర్ గ్రామ శివారులో వరుసగా రెండు చైన్ స్నాచింగ్‌లు కావడంతో, పోలీస్ సిబ్బంది 4 టీమ్స్‌గా ఏర్పడి చైన్స్ స్నాచర్‌ను అన్ని ఆధారాలతో 15వ తేదీన, గొల్లపల్లి నల్లగుట్ట వద్ద వాహనాలు తనికి చేస్తుండగా అనుమానస్పదంగా ఉన్న నిందితుడు, సారంగాపూర్ మండలం, రంగపేట్ గ్రామానికి చెందిన చిరంజీవిని అరెస్టు చేయడం జరిగింది. విచారంలో నిందితుడు (4) చైన్ స్నాచింగ్ లు చేసినట్లుగా గుర్తించారు. నిందితుడు దండుగుల చిరంజీవి 4 చైన్ స్నాచింగ్ లు చేసి, బంగారు గొలుసులను జగిత్యాల లోని ప్రవేట్ ఫైనాన్స్ లలో తన పేరు మీద కుదవ పెట్టి డబ్బులు తీసుకొని తన జల్సాలకు ఇతర ఖర్చులకు వాడుకున్నాడు. గొల్లపల్లి మండలం బొంకూర్ గ్రామా శివారులో నిందుతుడు స్నాచింగ్ చేసిన సుమారు (2) తులాల బంగారు పుస్తేల తాడు, నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ శివారులో లలిత ఫంక్షన్ హాల్ దగ్గరలో నిందుతుడు స్నాచింగ్ చేసిన సుమారు (2) తులాల బంగారు పూస్తేల తాడు. సుమారు విలువ 90,000, మరియు 75,000 రూపాయల నగదు నిందితుడు చైన్ స్నాచింగ్ చేసుటకు వాడిన యమహా బైక్ నం. టిఎస్ 21 డి 3061, 2 ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. నిందుతున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ధర్మపురి సిఐనీ, ధర్మపురిగొల్లపల్లి, వెల్గటూర్, -బుగ్గారం ఎసై లను మరియు సిబ్బంది రామస్వామి, రమేశ్, మల్లేశ్, చంద్రమోహన్, రవి, కిరణ్, వేణు, పూర్ణ సాయి, తిరుపతి లను ఎస్పీ సింధూశర్మ అభినంధించినారు.

## ఉపాధి హామీ పథకం త్రవ్వకాలలో బయటపడిన చాముండి విగ్రహం

### - డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ జూన్ 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఇబ్రాహీం పూర్ గ్రామంలో గత వారం రోజులుగా ఉపాధి హామీ



పథకం పనులు జరుగుతున్నాయి. ఇబ్రహీంపూర్ పెద్ద చెరువు పైభాగంలో లక్ష్మి తండా వెళ్లే తోవలో కమ్మొని బావి వద్ద చాముండి విగ్రహంతో పాటు రుబ్బు రోలు బయటపడింది. ఒకఫీట్ ఎత్తుతో ఉంది. త్రిశూలం ఢమరుకం కత్తి పాన పాత్ర ధరించి ఉంది. సింహం వాహనంగా ఉంది. ఈ ప్రాంతాన్ని దర్శించిన పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి ఈ విగ్రహం సుమారుగా 500 ఏళ్ల కిందటిదిగా భావించారు. గతంలో ఇదే చెల్కలో గ్రానైట్ శిలతో చేసిన తల ఖండించబడిన భక్తుని శిల్పం బయటపడింది. అనంత రాయి గుట్ట కేంద్రంగా బృహద్ శిలా యుగం నాటి ఆది మానవులు నిర్మించిన రాకాసి గూళ్లు ఉన్నాయి. అప్పటి నుండి గ్రామంలో నాగరికత మొదలైంది. జనగామ జిల్లాలో పురావస్తు మ్యూజియం ఏర్పాటు చేస్తే చారిత్రక ఆధారాలను భద్రపర్చుకోవచ్చు. ఈ శిల్పాలను గ్రామ సర్పంచ్ దొర గొల్ల ఐలమ్మ, తహశీల్దార్ అన్వర్, రైతుబంధు మండల సభ్యుడు యాదగిరి వీటిని పరిశీలించారని రత్నాలు రెడ్డి తెలిపారు.

## దేశంలో శాంతి, సామరస్యం పరిఢవిల్లాలని ప్రార్థించండి

### - సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

**కరీంనగర్ జూన్ 16 (ప్రజామంటలు):** దేశంలో, రాష్ట్రంలో శాంతి, సామరస్యం పరిఢవిల్లాలని, తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్ ను ప్రార్థించాలని తెలంగాణ హజ్ కమీటీ సభ్యులు..ఎంఐఎం నగర




అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ హజ్ యాత్రికులను కోరారు. గురువారం నగరంలోని ఎంఐఎం కార్యాలయంలో తెలంగాణ హజ్ కమీటీ ద్వారా 2022 సంవత్సరానికి పవిత్ర హజ్ యాత్రకు వెళుతున్న కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన యాత్రికులకు గులాం అహ్మద్ హుస్సేన్, మరో హజ్ కమిటీ సభ్యుడు ఇర్ఫాన్ ఉల్ హఖ్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ హజ్ కమిటీ దేశంలోనే అత్యుత్తమ సేవలను అందిస్తోందన్నారు. బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, సీఎం కేసీఆర్ ల ప్రత్యేక చొరవతో హజ్ యాత్రికులకు సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తమ నియమాలను పాటిస్తూ, షెడ్యూల్ ప్రకారం యాత్రికులు దిగ్విజయంగా హజ్ యాత్ర చేసి, క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హఫీజ్ షఫీయుద్దీన్ ఎజాస్, హాఫిజ్ మొయిజుద్దీన్ ఖాద్రి, సదర్ ఖాజీ మంఖబత్ శాఖాన్, హఫీజ్ వసిముద్దీన్, కార్పొరేటర్లు శర్ఫుద్దీన్, అఖీల్ ఫిరోజ్, నాయకులు అజర్ దబీర్, ఖమరొద్దీన్ పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com